


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 243 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 29 ఆగస్టు 2025 | వెల : 2-00






# కూటమి ఐక్యతే కీలకం

- లేకుంటే అభివృద్ధిలో ముందుకెళ్లలేం
- సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రచారాలపై చట్టం తెద్దాం
- జనసేన ప్రజాప్రతినిధులతో అధినేత పవన్‌కల్యాణ్
- విశాఖలో జనసేన శాసనసభాపక్షం, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

**విజయవాడ, స్వర్ణసాగరం**

'కూటమి ఐక్యత చాలా కీలకం. ఆ ఐక్యతను మన పనుల ద్వారానే నిలబెట్టాలి. రాష్ట్రంలో కూటమి లేకపోతే అభివృద్ధిలో ముందుకెళ్లలేం' అని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం విశాఖ బీచ్‌రోడ్డులోని వైఎంసీఏ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన జనసేన శాసనసభా పక్ష సమావేశం మూడు గంటలసేపు సాగింది. నియోజకవర్గాల పరిధిలో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారనే అంశంపై చర్చించారు. 'జనసేన పార్టీకి ఉన్న మంత్రిత్వ శాఖల ద్వారా మీ నియోజకవర్గాల్లో ఏం అభివృద్ధి చేయగలం? ఇతర శాఖలకు సిఫార్సు చేసి ఏ ప్రాజెక్టులు తీసుకురాగలమో గుర్తించాలి. రైతులకు త్వరితగతిన డబ్బులు జమ చేశామని, స్త్రీశక్తి పథకం ఎంతో ఉపయోగకరమని ప్రజలకు చెప్పాలి. చేసిన మంచిని చెప్పి గుర్తింపు తెచ్చుకోవాలి' అని పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. 'ఎన్నో పోరాటాలు చేసి అధికారంలోకి - మిగతా3లో



## మీ మోసాలతో అక్క చెల్లెమ్మలకూ
# వెన్నుపోటు

**సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ మండిపాటు**
**మహిళలకు ఫ్రీ బస్సు హామీ ఆంక్షల మధ్య అరకొరగా అమలు**

- ఆ చిన్న హామీని సైతం చెప్పినట్టుగా అమలు చేయకుండా మోసం
- ఎన్నికలకు ముందు సూపర్-6, సూపర్-7 అంటూ సినిమాలు, సీరియళ్లను మించి వీడియో ప్రకటనలు.. గత ఏడాది జూన్ నుంచే అమలు చేస్తామని హామీ
- తీరా 14 నెలల పాటు ఆ ఊసే ఎత్తకుండా కాలయాపన
- 11,256 బస్సులు ఉంటే కేవలం 6,700 బస్సుల్లోనే ఉచితం
- ఈ బస్సుల్లో కూడా ఆంక్షలు.. 950 నాన్‌స్టాప్ బస్సులకు వర్తించదని బోర్డులు

**విజయవాడ, స్వర్ణసాగరం**

గత ఎన్నికల్లో మహిళలకు ఫ్రీ బస్సు హామీ ఇచ్చి.. ఆ చిన్న హామీని కూడా మీరు చెప్పినట్టుగా అమలు చేయడం లేదంటూ సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు సూపర్-6, సూపర్-7 అంటూ మహిళలందరినీ నమ్మించి.. గత ఏడాది జూన్ నుంచే వాటిని అమలు చేస్తామని ఇంటింటా బాండ్లు పంచి.. 14 నెలలపాటు ఆ ఊసే - మిగతా3లో



## ఆధార్ తరహాలో
# ఫ్యామిలీ కార్డు

**ఉమ్మడి కుటుంబాల్లో ఉంటే.. పథకాలు రావనే ఆందోళన వద్దు**
**అవసరమైతే పథకాల్ని రీడిజైన్ చేస్తాం**

- ప్రతి కుటుంబానికీ ఒక స్కోరు : ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రతి కుటుంబానికీ అందుతున్న సంక్షేమం, వారి అవసరాలు తెలుసుకునే సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలి.
- అర్హులందరినీ గుర్తించాలి. సంక్షేమ పథకాలన్నింటినీ సంతృప్తస్థాయిలో అందించాలి.
- సమాచారాన్ని అనుసంధానించి ప్రతి కుటుంబానికీ ఒక స్కోరు కేటాయించాలి. దీనికోసం ఫ్యామిలీ కార్డు ఇవ్వాలి

**విజయవాడ, స్వర్ణసాగరం**

ఆధార్ తరహాలోనే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఫ్యామిలీ కార్డు అందించాలని, అందులో కుటుంబసభ్యుల అవసరాలు, ప్రభుత్వం నుంచి పొందుతున్న పథకాల వివరాలు పొందుపరచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి కుటుంబంగా ఉంటే సంక్షేమ పథకాలు రావనే ఆందోళన వద్దని, అవసరమైతే వాటిని రీడిజైన్ చేస్తామని చెప్పారు. పాపులేషన్ పాలసీ రూపొందించే దిశగా కసరత్తు చేయాలని సూచించారు. కుటుంబ ప్రయోజన పర్యవేక్షణ వ్యవస్థపై గురువారం ఆయన సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. అందులోని ప్రధానాంశాలు.. ప్రతి కుటుంబానికీ అందుతున్న సంక్షేమం, వారి అవసరాలు తెలుసుకునే సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలి. అర్హులందరినీ గుర్తించాలి. సంక్షేమ పథకాలన్నింటినీ సంతృప్తస్థాయిలో అందించాలి. సమాచారాన్ని అనుసంధానించి ప్రతి కుటుంబానికీ ఒక స్కోరు కేటాయించాలి. దీనికోసం ఫ్యామిలీ కార్డు ఇవ్వాలి. ప్రభుత్వం అందించే పథకాలన్నీ ఆ కార్డులో ఉండాలి. కుటుంబంలో సభ్యులందరికీ కార్డు ఇవ్వాలి. ఆధార్ తరహాలో అన్ని - మిగతా3లో

## అమరావతి మీదుగా
# బుల్లెట్ రైలు



**విజయవాడ,స్వర్ణసాగరం**

ఏపీ రాజధాని అమరావతి మీదుగా బుల్లెట్ రైళ్లు దూసుకెళ్తాయి. ఈ రైళ్లు పరుగులు పెట్టేందుకు వీలుగా హైదరాబాద్-చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ రైలు కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. దీని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఇది సీఆర్డీయే మీదుగా - మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15906



# ప్రతి కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండాలి

స్వర్ణసాగరం ఇంటర్నెట్ డెస్క్

సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉన్న సమాజాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని, అందుకే ప్రతి భారతీయ కుటుంబం ముగ్గురు పిల్లలు ఉండేలా చూసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ పిలుపునిచ్చారు. జనాభా స్థిరీకరణతోపాటు క్షీణతను నిరోధించడానికి ఇది దోహదపడుతుందన్నారు. ఆరెస్సెస్ వందేళ్లు పూర్తిచేసుకున్న నేపథ్యంలో దిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన మత మార్పిడిలు, చొరబాట్లు, హిందూ-ముస్లిం ఐక్యత, పలు రాష్ట్రాల్లో భాషా వివాదాలు వంటి అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా భాజపాతో ఎటువంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు.

**ముగ్గురు పిల్లలు..**

"సరైన వయసులో వివాహం చేసుకోవడం, ముగ్గురు పిల్లల్ని కనడం అనేది తల్లిదండ్రులకు, పిల్లలకూ ఆరోగ్యకరం. జనాభా పెరుగుదల ఓ వరమైనప్పటికీ.. కొంత భారమే. అందరికీ ఆహారం సహా అన్ని




వసతులు అందించాలి. జనాభా నియంత్రణ విధానం ఉన్నది అందుకే. ముగ్గురికంటే ఎక్కువ పిల్లలు ఉండకుండా జాగ్రత్త పడాలి. తద్వారా పెంపకంలో ఇబ్బందులు రావు. ఈ వాస్తవాన్ని అంగీకరిస్తూ ముగ్గురు పిల్లలు ఉండేలా కొత్త తరాలు చూసుకోవాలి" అని భాగవత్ పేర్కొన్నారు.

**మహిళలకు సురక్షితమైన నగరాల్లో విశాఖ**

**మత మార్పిడిలు ఆందోళనకరం..**

జనాభా సమతుల్యత సమస్యను ప్రతి దేశం ఎదుర్కొంటోందని మోహన్ భాగవత్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మతమార్పిడిలు ఆందోళన కలిగిస్తున్నాయన్న ఆయన.. కొన్ని వర్గాల వారు కూడా ఇది మంచిది కాదని చెబుతున్నారన్నారు. చొరబాట్ల గురించి మాట్లాడుతూ.. డీఎన్ఏ ఒకటే అయితే అనుమతి తీసుకొని దేశంలోకి రావచ్చన్నారు. అక్రమంగా వస్తేనే సమస్యలు వస్తాయని చెప్పారు. చొరబాట్లను ప్రభుత్వాలు కొంతవరకే అడ్డుకోగలవని, వీరికి ఉపాధి కల్పించకుండా సామాన్యులు కూడా ప్రభుత్వాలకు సాయం చేయొచ్చన్నారు.

**భాజపాతో విభేదాల్లేవ్..**

భాజపా కోసం ఆరెస్సెస్ నిర్ణయాలు తీసుకుంటుందనేది వాస్తవం కాదని మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. భాజపా విధానపరమైన నిర్ణయాల్లో ఎటువంటి జోక్యం ఉండదని స్పష్టం చేశారు. తాను పదవీ విరమణ చేస్తానని ఎన్నడూ చెప్పలేదని, ఎవరినీ 75ఏళ్లకే రిటైర్ కావాలనీ చెప్పలేదన్నారు. తాను జీవితంలో ఎప్పుడైనా రిటైర్ కావచ్చని, సంఘ్

# జిన్‌పింగ్..ముర్ము..మోదీ !

## రహస్య లేఖతో మెరుగుపడ్డ భారత్ - చైనా సంబంధాలు

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌ల కొరడా ఝుళిపిస్తున్న వేళ ఓ లేఖ భారత్-చైనాల సంబంధాలను మలుపుతిప్పింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఓ లేఖ రాశారు. భారత్‌తో సంబంధాలను మెరుగుపర్చుకోవాలనే ఆకాంక్షను ఆయన అందులో వ్యక్తం చేశారు. లేఖను రాష్ట్రపతి ముర్ము ప్రధాని మోదీకి అందజేశారు. భారత్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి తమకు ఈ విషయం తెలిపినట్లు బ్లూమ్‌బర్గ్ తాజా కథనంలో పేర్కొంది. అమెరికాతో కుదుర్చుకున్న ఎలాంటి ఒప్పందమైనా అది అంతిమంగా చైనా ప్రయోజనాలకు హానికల్గిస్తుందని జిన్‌పింగ్ ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేసినట్లు వెల్లడించింది. ద్రౌపదీ ముర్ముకు మార్చిలో జిన్‌పింగ్ ఒక లేఖ రాసినట్లు రెండు దేశాల మీడియాల్లోనూ వచ్చింది. అయితే, ఆ లేఖ ఇదేనా అనే విషయం స్పష్టం కాలేదు. అనంతర పరిణామాల్లో రెండు దేశాలు తమ మధ్య సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు పలు చర్యలను ప్రకటించాయి. కైలాస్%-%మానస సరోవర్ యాత్ర మార్గాన్ని భారత తీర్థయాత్రికుల కోసం చైనా తెరవగా చైనా పర్యాటకుల కోసం భారత్ వీసాల జారీని ప్రారంభించింది. రెండు దేశాల మధ్య నేరుగా విమాన సేవలు సైతం మొదలయ్యాయి. మార్చిలో జిన్‌పింగ్ రాసిన లేఖ తర్వాత, ట్రంప్ టారిఫ్‌ల బాదుడు మొదలుకాక మునుపే భారత్, చైనాల మధ్య దౌత్యపరమైన చర్చలు, సంప్రదింపులు మొదలైనట్లు బ్లూమ్‌బర్గ్ కథనం విశ్లేషించింది. మరోవైపు, ట్రంప్ టారిఫ్‌ల విధానం అమెరికా%-%భారత్ మధ్య అంతరాన్ని పెంచింది. దీనికితోడు భారత్, పాకిస్తాన్‌ల



మధ్య జరగాల్సిన అణుయుద్ధం తన జోక్యంతోనే ఆగిందంటూ ట్రంప్ పదేపదే చెప్పుకోవడాన్ని భారత్‌కు అస్సలు రుచించలేదు. అప్పటి వరకు చైనాకు దగ్గరయ్యే విషయాన్ని అంత సీరియస్‌గా ఆలోచించని భారత్ జూన్ తర్వాతే చైనాతో సంబంధాల మెరుగుపై దృష్టిపెట్టిందని బ్లూమ్‌బర్గ్ కథనం విశ్లేషించింది. గతేడాది లద్దాఖ్‌లోని ఘర్షణాత్మక ప్రాంతాల నుంచి సైన్యాలను పాక్షికంగా ఉపసంహరించుకోవాలని రెండు దేశాలు అంగీకారానికి రావడం కూడా చైనాపై సానుకూలంగా ఆలోచించేందుకు దారి చూపిందని తెలిపింది. ఇదే త్వరలో చైనాలో జరిగే ఎస్‌సీవో శిఖరాగ్రం సందర్భంగా జిన్‌పింగ్, మోదీల ముఖాముఖీకి మార్గ సుగమం చేసిందని విశ్లేషకులు చెబుతున్నారు. భారత్ కంటే ముందుగా చైనాపైనే ట్రంప్ 145 శాతం టారిఫ్‌లను ప్రకటించారు. అయితే, ఆ దేశంతో అమెరికా వైఖరి మరోలా ఉంది. టారిఫ్‌లకు తాత్కాలిక విరామం ప్రకటించిన అమెరికా ప్రస్తుతం ఆ దేశంతో వాణిజ్య చర్చలు జరుపుతోంది. కీలక ఖనిజాల సరఫరా వంటివి చైనా చేతుల్లో ఉండటంతో ట్రంప్ ఆ దేశంతో జాగ్రత్తగా డీల్ చేస్తున్నారు.

# ట్రంప్ సుంకాలపై కేంద్రం కసరత్తు

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలతో.. ఇప్పటి వరకూ ఆ దేశానికి భారత్ నుంచి వెళ్తున్న దాదాపు 4,820 కోట్ల డాలర్ల (రూ.4,22,384 కోట్ల) విలువైన ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. సుంకాల వల్ల అమెరికా మార్కెట్లలో భారతీయ సరుకుల ధరలు భారీగా పెరిగిపోవటంతో.. ఇతర దేశాల (సుంకం పోటు తక్కువగా ఉన్న దేశాల) సరుకులతో పోటీ పడలేని పరిస్థితి. మరి, ఇంత భారీ నష్టాన్ని భర్తీ చేసుకునేదెలా? ప్రస్తుతం కేంద్ర సర్కారు దీనిపైనే తీవ్రంగా కసరత్తు జరుపుతోంది. ఇందులో భాగంగా, ఇక మీదట అమెరికాయేతర దేశాల మార్కెట్లపై ఎక్కువగా దృష్టి సారించాలని నిర్ణయించింది. వీటిలో బ్రిటన్, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, నెదర్లాండ్స్, పోలండ్, కెనడా, మెక్సికో, రష్యా, బెల్జియం, టర్కీ, యూఏఈ, ఆస్ట్రేలియా తదితర 40 దేశాలున్నాయి. ఈ దేశాల్లో ఇతర సరుకులతోపాటు వస్త్ర పరిశ్రమ ఎగుమతులకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వం భావిస్తోంది (అమెరికా సుంకాలతో తీవ్రంగా నష్టపోతున్నది వస్త్ర పరిశ్రమనే). దీనిపై ఓ అధికారి మాట్లాడుతూ, 'ప్రతీ దేశంలోనూ లక్ష్యిత వ్యూహంతో ముందుకెళ్లాలని అనుకుంటున్నాం. నాణ్యమైన, వినూత్నమైన ఉత్పత్తులను ఎగుమతి చేయటమేకాదు.. ఆయాదేశాలు ఆధారపడతగిన, విశ్వసించదగిన సరఫరాదారుగా పేరు తెచ్చుకునేలా కృషి చేస్తాం. ఈ కార్యాచరణలో ఆయాదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలతోపాటు 'ఎగుమతి ప్రోత్సాహక మండళ్లు' కూడా కీలకపాత్ర పోషించనున్నాయి' అని వెల్లడించారు.

**220 దేశాలకు ఎగుమతులు**

భారత్ ప్రపంచవ్యాప్తంగా 220కిపైగా దేశాలకు




ఎగుమతులు చేస్తోంది. వీటిలో బ్రిటన్, జపాన్, దక్షిణ కొరియాలతో కూడిన 40 దేశాలు అత్యంత కీలకమైనవి. ఈ దేశాలు ఏటా 59,000 కోట్ల డాలర్ల (రూ.51,70,000 కోట్లు) విలువైన జౌళి ఉత్పత్తులు, వస్త్రాలను దిగుమతి చేసుకుంటున్నాయి. ఇంతటి భారీ మార్కెట్లో మనదేశం వాటా 5-6శ మాత్రమే. అంటే, ఈ దేశాల్లో మన మార్కెట్ వాటాను పెంచుకోవటానికి పుష్కలమైన అవకాశాలున్నాయి. దీనివల్లే ట్రంప్ సుంకాల నేపథ్యంలో.. వీటిపై కేంద్రం దృష్టి పెట్టింది. ఈ కార్యాచరణలో కీలకంగా భావిస్తు న్న ఎగుమతి ప్రోత్సాహక మండళ్లు.. ఆయా దేశాల్లో మార్కెట్ మ్యాపింగ్, అధిక డిమాండ్ ఉన్న ఉత్పత్తుల గుర్తింపు మీద నిశితమైన అధ్యయనం జరిపి మార్గదర్శకాలను వెలువరిస్తాయి. అంతర్జాతీయ ట్రేడ్‌ఫెయిర్లలో, ఎగ్జిబిషన్లలో, కొనుగోలు-అమ్మకందారు సమావేశాల్లో భారత్ బ్రాండ్‌ను బలంగా ముందుకు తీసుకెళ్తాయి. భారత ఎగుమతిదారులు అంతర్జాతీయ ప్రమాణాలను పాటించేలా చేయటం, ఆయాదేశాల మార్కెట్లలోకి వెళ్లటానికి అవసరమైన పత్రాలను సంపాదించుకోవటంలో దిశానిర్దేశం చేస్తాయి. మరోవైపు, భారతీయ ఎగుమతిదారులను రక్షించటానికి రూ.25 వేల కోట్లతో 'ఎగుమతి ప్రోత్సాహక మిషన్'ను ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. కాగా, ట్రంప్ సుంకాలతో వస్త్రాలు, ముత్యాలు, ఆభరణాలు, రొయ్యలు, లెదర్ పరిశ్రమలపై ముఖ్యంగా.. ఎక్కువ మంది కార్మికులు పని చేసే రంగాలపై తీవ్రంగా ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో, ఆయా రంగాలకు చెందిన ఎగుమతిదారులతో ఈ వారంలో కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ సమావేశం కానుంది. ప్రత్యామ్నాయాల అన్వేషణ, అమెరికాయేతర మార్కెట్లకు ప్రాధాన్యం, కొత్త మార్కెట్లలోకి వెళ్లటం తదితర అంశాలను సమగ్రంగా చర్చించనున్నట్లు సమాచారం. ప్రస్తుతానికైతే, అమెరికా సుంకాలకు పోటీగా ఆ దేశంపై ప్రతీకార సుంకాలు విధించే యోచన ఏమీ లేదని అధికారవర్గాలు తెలిపాయి.

**స్టాక్‌మార్కెట్ల పతనం**

అమెరికా 50% సుంకాల ప్రభావం తీవ్రంగానే ఉంటోంది. మంగళ, గురువారాల్లో స్టాక్‌మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. ఫలితంగా, మదుపరులు రూ.9.6 లక్షల కోట్ల మేర నష్టపోయినట్లు మార్కెట్ నిపుణులు అంచనా వేశారు.

## ఎన్డీయేకు 324.. 'ఇండియా'కు 208

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

దేశంలో ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 324 సీట్లు లభిస్తాయని ఇండియా టుడే-సీ వోటర్ 'మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే'లో తేలింది. విపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమికి కేవలం 208 స్థానాలు దక్కే అవకాశం ఉందని సర్వే వెల్లడించింది. ఈ ఏడాది జూలై 1 నుంచి ఆగస్టు 14 దాకా ఈ సర్వే నిర్వహించారు. సర్వేలో భాగంగా.. దేశవ్యాప్తంగా వివిధ లోక్‌సభ నియోజకవర్గాల్లో 54,788 మందిని ప్రశ్నించారు. సీవోటర్ రెగ్యులర్ ట్రాకర్ డేటా ద్వారా మరో 1,52,038 మంది అభిప్రాయాలు సేకరించారు. మొత్తం 2,06,826 మంది వ్యక్తి చేసిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు. తాజాగా సర్వే నివేదిక విడుదల చేశారు. దేశంలో ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయే మళ్లీ ఘన విజయం సాధించడం తథ్యమని సర్వే తేల్చింది. పార్టీల పరంగా చూస్తే బీజేపీకి సొంతంగా 260 సీట్లు, కాంగ్రెస్‌కు సొంతంగా 97 సీట్లు వస్తాయని వెల్లడయ్యింది. 2024 ఎన్నికల్లో ఎన్డీయేకు 44 శాతం ఓట్లు లభించగా, ఇప్పుడు 46.7 శాతం ఓట్లు లభిస్తాయని సర్వే పేర్కొంది.

2024 లోక్‌సభ ఎన్నికల్లో 543 స్థానాలకు గాను బీజేపీ కేవల 240 స్థానాలు గెలుచుకుంది. మెజార్టీకి 32 సీట్లు తక్కువొచ్చాయి. దాంతో మిత్రపక్షాల సాయంతో కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మొత్తంగా ఎన్డీయేకు ఇప్పుడు 293 సీట్లున్నాయి. ఇక విపక్ష ఇండియా కూటమి గత ఎన్నికల్లో 234 సీట్లు సాధించింది.

## 31న జిన్‌పింగ్‌తో మోదీ భేటీ



స్వర్ణసాగరం న్యూఢిల్లీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 31, వచ్చే నెల 1వ తేదీల్లో చైనాలో పర్యటించబోతున్నారు. తియాంజిన్ నగరంలో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సులో ఆయన పాల్గొంటారు. ఈ సందర్భంగా ఈ నెల 31వ తేదీన చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో మోదీ సమావేశమవుతారు. ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత్-చైనా సంబంధాలు, పరస్పర సహకారంతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై వారు చర్చించే అవకాశం ఉంది. అలాగే వచ్చే నెల 1వ తేదీన రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో నరేంద్ర మోదీ భేటీ అవుతారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు ఒత్తిడికి లోనవుతున్న నేపథ్యంలో చైనా, రష్యా అధినేతలతో భారత ప్రధానమంత్రి ప్రత్యేకంగా సమావేశం కాబోతుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాన్ని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. రష్యా నుంచి ముడి చమురు కొంటున్నందుకు భారత ఉత్పత్తులపై ట్రంప్ ప్రభుత్వం ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. మరోవైపు భారత్-చైనా మధ్య సంబంధాలు క్రమంగా బలపడుతున్నాయి. భారత్‌పై అమెరికా విధించిన భారీ టారిఫ్‌లను జిన్‌పింగ్ తప్పుపట్టారు. ప్రధాని మోదీ చైనాలో పర్యటిస్తుండడం ఏడేళ్ల తర్వాత ఇదే మొదటిసారి కావడం విశేషం. ఆయన చివరిసారిగా 2018లో చైనాలో పర్యటించారు. వూహాన్ సిటీలో షీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఇదిలా ఉండగా, మోదీ-పుతిన్ మధ్య జరగబోయే ద్వైపాక్షిక భేటీకి విశేషమైన ప్రాధాన్యం ఉంది. ఇటీవలి కాలంలో ఇండియాకు మరింత దగ్గరయ్యేందుకు పుతిన్ ప్రయత్నిస్తున్నారు. ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభించిన తర్వాత రష్యాపై పశ్చిమ దేశాలు కఠిన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే భారత్, చైనాల నుంచి మరింత సహకారాన్ని పుతిన్ కోరుకుంటున్నారు. తియాంజిన్‌లో మోదీ, జిన్‌పింగ్, పుతిన్ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు రష్యా ప్రభుత్వం ఇటీవల సంకేతాలిచ్చింది.

## గవర్నర్లు జడ్జిలు కాదు

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

శాసనసభ ఆమోదించిన బిల్లు రాజ్యాంగబద్ధమా, కేంద్ర ప్రభుత్వ చట్టానికి విరుద్ధమా? అని చూడాల్సిన బాధ్యత గవర్నర్‌కులేదని తమిళనాడు ప్రభుత్వం వాదించింది. గవర్నర్ రాజ్యాంగ ప్రతినిధి మాత్రమేనని, ఆయన సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తికాదని స్పష్టం చేసింది. ఆ అధికారాలు న్యాయస్థానాలకు మాత్రమే పరిమితమని గుర్తు చేసింది. శాసనసభ పంపిన బిల్లును గవర్నర్ ఆపితే తిరిగి శాసనసభకు పంపాలని, నిర్ణయం తీసుకోకుండా తన దగ్గర పెట్టుకోవడం కుదరదని చెప్పింది. శాసనసభ ఆమోదించిన ద్రవ్య బిల్లులను ఆమోదించకుండా గవర్నర్ నిలిపివేస్తే ఆయన సూపర్ చీఫ్ మినిస్టర్‌గా వ్యవహరిస్తున్నారని భావించవచ్చునని గురువారం సుప్రీంకోర్టు ముందు వాదనల్లో పేర్కొంది. రాజ్యాంగంలోని 143 అధికరణ కింద రాష్ట్రపతి, గవర్నర్ అధికారాలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీం ముందు లేవనెత్తిన ప్రశ్నలపై రాజ్యాంగ ధర్మాసనం ముందు జరుగుతున్న విచారణలో భాగంగా తమిళనాడు తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. ద్రవ్య బిల్లులను కూడా గవర్నర్ నిరాకరించవచ్చునని మహారాష్ట్ర ప్రభుత్వం తరఫున హరీష్ సాల్వే, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వ్యాఖ్యలకు సింఘ్వి సమాధానమిచ్చారు. బిల్లులపై తుది నిర్ణయం ఎన్నికైన ప్రజా ప్రభుత్వానిదికాకుండా గవర్నర్‌దేనని రాజ్యాంగంలో ఎక్కడపేర్కొన్నారో చూపాలని అడిగారు. తెలంగాణ, ఏపీ, తమిళనాడులో చాలాకాలం నిలిపివేసిన పలు ఉదంతాలను ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గవర్నర్ అధికారాలకు సంబంధించిన 207 అధికరణలో చెప్పిన అంశా లు ప్రైవేటు సభ్యుల మనీ బిల్లులకే వర్తిస్తుందని, వాటిని నివారించేందుకే ఈ అధికరణను చేర్చారని ఆయన తెలిపారు. ఇతర అన్ని రకాల బిల్లుల విషయం లో గవర్నర్ మంత్రివర్గ ఆమోదంమేరకే నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. గవర్నర్, రాష్ట్రపతి లాంఛనప్రాయ రాజ్యాంగ అధినేతలని, కొన్ని సందర్భాల్లో తప్ప ప్రభుత్వ నిర్ణయాల్లో జోక్యం చేసుకునే అధికారం వారికి లేదన్నారు. 200 అధికరణ ప్రకారం.. గవర్నర్ తొలుత ఆమోదాన్ని నిలిపివేసినప్పుడు శాసనసభకు మాత్రమే తిరిగి పంపాలని తెలిపారు. శాశ్వతంగా ఏ బిల్లు నూ నిలిపివేసే అధికారం గవర్నర్‌కులేదన్నారు. విచారణ క్రమంలో ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ గవాయి వ్యాఖ్యానిస్తూ..సాధ్యమైనంత త్వరలో అంటేనే వేగంగా నిర్ణయం తీసుకోవాలనే రాజ్యాంగ లక్ష్యాన్ని అది స్పష్టీకరిస్తోందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య ఏర్పడిన వివాదం కేసులోనూ ఉన్నత న్యాయస్థానం ఈ విషయాన్ని స్పష్టీకరించిందని గుర్తు చేశారు. నిరవధికంగా బిల్లును ఆమోదించకుండా నిలిపివేసే హక్కు గవర్నర్‌కు లేదన్నారు.

# మీ మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు

-మొదటిపేజీ తరువాయి
ఎత్తకుండా వెన్నుపోటు పొడిచారంటూ మండిపడ్డారు. సవాలక్ష ఆంక్షలు పెట్టి.. హామీలకు కోతలు పెడుతున్నారు.. ఇది మోసం కాదా? దగా కాదా? అంటూ నిలదీశారు. అందుకే బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ అంటూ వ్యంగోక్తులు విసిరారు. ఈ మేరకు గురువారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే.. చంద్రబాబు గారూ.. మీ మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు పొడిచారు. మహిళలకు ఫ్రీ బస్సు పేరిట హామీ ఇచ్చి, ఆ చిన్న హామీని కూడా మీరు చెప్పినట్టుగా అమలు చేయడం లేదు. ఎన్నికలకు ముందు సూపర్%–%6, సూపర్ %–%7 అంటూ అద్భుత సన్నివేశాలతో సినిమాలు, సీరియళ్లను మించి వీడియో ప్రకటనలతో మహిళలందర్నీ నమ్మించారు. అధికారంలోకి వస్తే.. జూన్ నుంచే హామీలు అమలు చేస్తామని ఇంటింటా బాండ్లు పంచారు. 14 నెలలపాటు ఆ ఊసే ఎత్తలేదు. తీరా ఇప్పుడు అతిచిన్న హామీ అయిన ఉచిత బస్సు ప్రయాణంకూడా, అన్ని బస్సుల్లో కాదు, కొన్ని బస్సుల్లోనే ఉచితం అంటున్నారు. ఆ కొన్ని బస్సుల్లో కూడా సవాలక్ష ఆంక్షలు పెట్టారు. రాష్ట్రం అంతా కాదు, కొన్ని చోట్లకే అంటున్నారు. ఆర్టీసీలో 16 కేటగిరీ బస్సులు ఉంటే అందులో కేవలం 5 రకాల బస్సుల్లోనే, మొత్తంగా 11,256 బస్సులు ఉంటే అందులో కేవలం 6,700 బస్సుల్లో మాత్రమే ఉచిత ప్రయాణాన్ని పరిమితం చేశారు. ఈ బస్సుల్లో కూడా ఆంక్షలు పెట్టారు. 1,560 ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉంటే, అందులో 950 నాన్ స్టాప్ బస్సులకు ఈ పథకం వర్తించదంటూ ఏకంగా బోర్డులు పెడుతున్నారు. ఇది అక్కచెల్లెమ్మలకు చేసిన మోసం కాదా? దగా కాదా? చంద్రబాబు గారూ.. మీరు ఇంత మోసం చేసి కూడా మీరు చేస్తున్న ప్రచారాలు చాలా విడ్డూరంగా ఉన్నాయి. బస్సు ఎక్కితే చాలు మహిళలంతా లక్షాధికారులు అయిపోయినట్టుగా మీరు అంటున్న మాటలు విని మహిళలంతా నివ్వెరపోతున్నారు. 2014%–%19 మధ్య డ్వాక్రా రుణాల మాఫీ పేరిట మాయచేసి, చివరకు వడ్డీ సైతం ఎగరగొట్టి, తర్వాత



మీరు వెన్నుపోటు పొడిచిన ఆ రోజులను కూడా మహిళలంతా మరోసారి చర్చించుకుంటున్నారు. మా ఐదేళ్ల కాలంలో మేం చేసిన మంచినీ గుర్తు చేసుకుంటున్నారు. మా ప్రభుత్వ హయాంలో దేశంలో తొలిసారిగా మేం ప్రవేశ పెట్టిన అమ్మఒడి పథకాన్ని మీరు తొలి ఏడాది ఎగ్గొట్టారు. ఒక్కో ఏడాది ఒక్కో పిల్లాడికి రెండేళ్లకు గాను రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.13 వేలే ఇచ్చారు. చాలా మంది పిల్లలకు అది కూడా అందలేదు. మొత్తం 87 లక్షల మంది పిల్లలకు ఇవ్వాల్సి ఉంటే, 30 లక్షల మంది పిల్లలకు కోత పెట్టారు. చంద్రబాబు గారూ.. కొనసాగుతున్న ఈ పథకాలన్నింటినీ మీరు నిర్దాక్షిణ్యంగా రద్దు చేసి, మహిళలను మళ్లీ పేదరికంలోకి నెట్టి, లక్షలాది కుటుంబాలను దెబ్బ తీశారు. చేయకూడని ద్రోహం చేస్తూ, పైగా ఇచ్చిన అరకొర బస్సుల్లో ప్రయాణిస్తే లక్షాధికారులు అయిపోతారంటూ మోసపుచ్చే మాటలు మాట్లాడుతున్నారు. మీరు చేస్తున్నది మోసం కాదా? దగా కాదా? మహిళల స్వయం సాధికారత కోసం, వారి కాళ్ల మీద వారు నిలబడేలా మేం హామీ ఇచ్చిన విధంగా ఆసరా కింద రూ.25,571 కోట్లు వారి చేతికే అందించాం. సున్నా వడ్డీ కింద మరో రూ.5 వేల కోట్లు అదనంగా ఇచ్చాం. చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగులేదు. మహిళల స్వయం ఉపాధి కోసం చేయూత కింద ప్రతి ఏటా ఆ అక్కచెల్లెమ్మలకు రూ.18,750 చొప్పున 33,14,901 మందికి రూ.19,189.59 కోట్లు నేరుగా వారి చేతికే ఇచ్చాం. అమూల్, పీ అండ్ జీ, హిందుస్థాన్ లీవర్, మహీంద్రా, ఐటీసీ లాంటి ప్రఖ్యాత సంస్థలను బ్యాంకులతో అనుసంధానం చేస్తూ, వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా ప్రోత్సహిస్తూ, బ్రహ్మాండంగా అమలు చేశాం.

ఎప్పుడూలేని విధంగా కాపు నేస్తం కింద 4,62,878 మంది కాపు అక్క చెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.2,029 కోట్లు, మేనిఫెస్టోలో మేం పెట్టకపోయినా, అగ్రకులాల్లోని పేదలైన అక్క చెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఈబీసీ నేస్తం కింద మరో 4,95,269 మందికి రూ.1,876 కోట్లు ఇచ్చాం. 1.05 కోట్ల మంది మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేసి, డ్వాక్రా రుణాలపై వారు కట్టాల్సిన వడ్డీని మా ప్రభుత్వమే భరిస్తూ రూ.4,969 కోట్లు చెల్లించాం. 31 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు అక్కచెల్లెమ్మలకే ఇస్తూ వారి పేరు మీదే రిజిస్ట్రేషన్ చేశాం. ఇందులో ఏకంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. మహిళా సాధికారతలో మా పరిపాలనా కాలం ఒక స్వర్ణయుగం. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయం. మా చిత్త శుద్ధికి నిదర్శనం. మీరు ఏడాదికి ఇస్తానన్న 3 ఉచిత సిలిండర్ల పథకం కూడా ఈ మాదిరిగానే అఘోరించింది. గత ఏడాది మూడు సిలిండర్లకుగాను మీరు ఇచ్చింది ఒక్కటే. రాష్ట్రంలో 1.59 కోట్ల కనెక్షన్లు ఉంటే, ఏడాదికి మూడు సిలిండర్లకుగాను రూ.4,100 కోట్లు అవసరం. మొదటి ఏడాది ఇచ్చింది ఒక్క సిలిండర్. అదికూడా అందరికీ ఇవ్వలేదు. ఖర్చు చేసింది కూడా కేవలం రూ.764 కోట్లు. మిగిలిన 2 సిలిండర్లు ఎగ్గొట్టారు. ఇప్పుడు రెండో ఏడాది కూడా అంతే. మూడు సిలిండర్ల కోసం రూ.4,100 కోట్లకుగాను ఇప్పటికి ఇచ్చింది కేవలం రూ.747 కోట్లే. ఇది మోసం కాదా? దగా కాదా? అందుకే బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ!

# అమరావతి మీదుగా బుల్లెట్ రైలు

-మొదటిపేజీ తరువాయి
వెళ్లనుంది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా కూడా బుల్లెట్ రైళ్లు పరుగులు పెట్టేలా.. హైదరాబాద్–బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండింటి నిర్మాణంతో రెండు తెలుగు రాష్ట్రాల ముఖచిత్రమే మారిపోనుంది. మెట్రో నగరాల మధ్య బుల్లెట్‌రైళ్లు నడిపేందుకు కేంద్రం హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తుండగా, ఇందులో ఏపీ మీదుగా హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు కారిడార్లకు చోటు కల్పించారు. ఈ రెండు కారిడార్లలోనూ హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కి.మీ. కామన్‌గా ఉండనుంది. అక్కడి నుంచి చెన్నై, బెంగళూరు వైపు వేర్వేరు కారిడార్లు ఉంటాయి.

**అమరావతి మీదుగా వెళ్లేలా..**

హైదరాబాద్–చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 744.57 కి.మీ., 839.5 కి.మీ., 749.5 కి.మీ.లతో మూడు ఎలైన్‌మెంట్లను పరిశీలించి, ఇందులో 744.5కి.మీ. ఎలైన్‌మెంట్‌ను ప్రాథమికంగా ఖరారు చేశారు. ఇందులో తెలంగాణలో ఆరు, ఏపీలో ఎనిమిది, తమిళనాడులో ఒక స్టేషన్ నిర్మిస్తారు.

ఇది హైదరాబాద్ పరిధిలోని.. హైదరాబాద్–ముంబయి హైస్పీడ్ రైలు కారిడార్ నుంచి మొదలై.. శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం/కోదాడ మీదుగా వచ్చి సీఆర్డీయే మీదుగా గుంటూరు వైపు వెళ్తుంది. అక్కడి నుంచి చీరాలవైపు వెళ్లి విజయవాడ–చెన్నై రైల్వేలైన్‌కు సమాంతరంగా చెన్నై వెళ్తుంది.

తెలంగాణలో 236.48 కి.మీ., ఏపీలో 448.11 కి.మీ, తమిళనాడులో 59.98 కి.మీ. వెళ్తుంది.

ఇది నేరుగా చెన్నైకి కాకుండా తిరుపతి మీదుగా వెళ్లేలా ఎలైన్‌మెంట్‌లో మారిస్తే తిరుపతికి వెళ్లేవారికి ప్రయోజనకరమనే చర్చ వచ్చింది.

గూడూరు నుంచి తిరుపతి మీదుగా చెన్నై వెళ్లేలా మారిస్తే.. కారిడార్ పొడవు మరో 53.5 కి.మీ. పెరగనుంది. అప్పుడు నాయుడుపేట, తడ తగలవు.



ఈ ప్రాజెక్టులో రెండు వరుసల లైన్ (డబుల్ ట్రాక్), లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,419.4 కి.మీ. ట్రాక్ నిర్మించాలి.

హైదరాబాద్–బెంగళూరు హైవేకి సమాంతరంగా..

హైదరాబాద్–బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్‌కు 576.6 కి.మీ., 558.2 కి.మీ., 621.8 కి.మీ.తో మూడు ఎలైన్‌మెంట్లు పరిశీలించారు. ఇందులో 576.6 కి.మీ. ఎలైన్‌మెంట్‌ను ప్రాథమికంగా ఎంపికచేశారు. ఇది చాలావరకు ప్రస్తుతమున్న హైదరాబాద్–బెంగళూరు హైవేకి సమాంతరంగా వెళ్తుంది. తెలంగాణలో 4, ఏపీలో 6, కర్ణాటకలో 3 స్టేషన్లు నిర్మిస్తారు.

శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ సమీపంలో కియా పరిశ్రమ, అనుబంధ పరిశ్రమలు ఉండడంతో.. అక్కడ దుద్దేబండ వద్ద స్టేషన్ ఏర్పాటుచేస్తున్నారు.

ఇందులో తెలంగాణలో 218.5 కి.మీ., ఏపీలో 263.3 కి.మీ., కర్ణాటకలో 94.80 కి.మీ. ఉంటుంది. డబుల్ లైన్, అదనంగా లూప్‌లైన్స్, సైడింగ్‌లు కలిపి మొత్తం 1,363 కి.మీ. మేర ట్రాక్ నిర్మిస్తారు.

బుల్లెట్ రైలు చతుర్భుజి

హైదరాబాద్–అమరావతి–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు మధ్య బుల్లెట్ రైళ్ల కారిడార్లు పూర్తయ్యి.. అలాగే బెంగళూరు–చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు ప్రాజెక్టూ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్, అమరావతి, చెన్నై, బెంగళూరు నగరాల మధ్య బుల్లెట్ రైళ్ల చతుర్భుజి వచ్చినట్లు అవుతుంది. దీనివల్ల ఈ నగరాల మధ్య గంట నుంచి రెండు గంటల్లోనే చేరుకునే అవకాశం కలగనుంది.

## ఆలోపతితో పాటు.. ఇతర వైద్య సేవలు

స్వర్ణసాగరం అనంతపురం

ఏపీలో ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ అన్నారు. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటుచేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోనే తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల వైజాగ్ లో రాబోతుంది. ఇందులో 2026?27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కాబోతున్నాయి. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవుతున్నాయి. అలాగే... విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016?17లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయని వైద్య శాఖ ప్రకటన రిలీజ్ చేసింది. కేంద్రం నుంచి మూడు సంవత్సరాల తరువాత నిధుల విడుదల అవుతున్నాయనీ దీనివల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని మంత్రి సత్యకుమార్ అన్నారువిశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభంకానున్నాయి. బీఎన్వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణపనులు కూడా పూర్తయ్యేద శలో ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోనికి వస్తాయి. వీటి ఆధారంగా కేంద్రం అడ్మిషన్స్ కు అనుమతి ఇస్తునీది. గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ అయినందున అడ్మిషన్స్ త్వరగా స్టార్ట్ చేయడానికి వెసులుబాటు ఉంది.నేచర్ క్యూర్ వైద్య కళాశాల ఏర్పాటుకు తగ్గట్లు ప్రత్యేకంగా నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 50 పడకలతో ఈ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. సుమారు రూ.16 కోట్లు కేంద్రం నుంచి రానున్నాయి.విశాఖలోని శొంత్యాం ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ, డ్రగ్ టెస్టింగ్ లేబరోరేటరీల భవన నిర్మాణాలు పూర్తికావొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాలు, ఇతర వాటి కొనుగోళ్ల ప్రక్రియ జరగనుంది.కాకినాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడు నెలల్లోగా ఈ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోనికి రానున్నాయి.నేషనల్ ఆయుష్ మిషన్ కింద కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాల, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటుఆమోదం కోసం కేంద్ర ఆయుష్ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ వెల్లడించారు. ధర్మవరంలో ఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా ఉండాల్సిన ఆయుర్వేద ఆసుపత్రిని 50 పడకలతో ఏర్పాటుచేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. మంత్రి సత్యకుమార్ ధర్మవరం నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు.

## ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

-మొదటిపేజీ తరువాయి
అవసరాలకూ ఉపయోగించుకునేలా ఈ కార్డు రూపొందించాలి
ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సచివాలయంలో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

బీసీ, ఎస్సీల్లో కొన్ని కులాలు వెనకబడి ఉన్నాయి. ఓసీల్లోనూ ఆర్థికంగా వెనకబడిన వారున్నారు. వారందరి అవసరాలూ గుర్తించాలి. ప్రతి శాఖకు సంబంధించిన సమాచారం క్రోడీకరించి అనుసంధానించుకోవాలి.

ప్రభుత్వ పథకాల కోసం ఉమ్మడి కుటుంబాలు విడిపోవడం బాధాకరం. ప్రతి కుటుంబమూ సంతోషంగా ఉండాలని కోరుకునే ప్రభుత్వం ఇది. కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితి తప్పించాలనుకుంటున్నాం.

కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఫ్యామిలీ కార్డు ఉపయోగపడాలి.

## కూటమి ఐక్యతే కీలకం

-మొదటిపేజీ తరువాయి
వచ్చాం. గతంలో విశాఖ వస్తే ఎన్నో నిర్బంధాలు చూశాను' అంటూ వైకాపా హయాంలో నోవోటెల్ హోటల్ వద్ద పోలీసులు అడ్డుకున్న ఘటనను పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. 'అలాంటి పరిస్థితుల నుంచి బలంగా పైకి వచ్చామంటే కార్యకర్తలే కారణం. వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదు. కార్యకర్తలు ఏం చెబుతున్నారో ముందు వినండి. వారు అసంతృప్తికి లోనవకుండా చూసుకోవాలి' అని హితవు పలికారు. వచ్చే నెలలో ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు రెండు రోజులు ముందు మంగళగిరిలో భేటీ అవుదామని ఎమ్మెల్యేలతో అన్నారు. సోషల్ మీడియా.. ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేని అయోమయంలోకి ప్రజల్ని నెట్టేస్తోందని, ఇష్టానుసారం పెట్టే సోషల్ మీడియా పోస్టులపై అసెంబ్లీలో చర్చిద్దామని చెప్పారు.

**శాసనసభాపక్ష సమావేశంలో తీర్మానాలివీ**

అనంతరం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమ్మిళతంగా సాగడానికి సహకరిస్తున్న ప్రధానమంత్రి మోదీకి, సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ గ్రామసభలు, పల్లె పండుగ, అడవి తల్లిబాట కార్యక్రమాలు, గతేడాది వరదల సమయంలో రూ.4 కోట్లు విరాళంగా ఇవ్వడంపై అభినందనలు తెలుపుతూ మొదటి తీర్మానం చేశారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దీన్ని ప్రవేశపెట్టగా, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ బలపరిచారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వంపై, పాలకులపై దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించాలని కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారు. రాజకీయాల్లో హుందాతనానికి తిలోదకాలిచ్చి కుటుంబాల్లోని ఆడవారిపట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇటువంటి విశృంఖల ధోరణులను అరికట్టి మహిళల గౌరవ మర్యాదలు కాపాడేలా, ప్రభుత్వంపై అసత్య ప్రచారాలను నిలువరించేలా బలమైన చట్టం అవసరమని తీర్మానించారు. దీనిని నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగమాధవి ప్రవేశపెట్టగా, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బలపర్చారు.

జనవాణి ద్వారా నియోజకవర్గ స్థాయి సమస్యలతోపాటు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చట్టసభల్లో ప్రస్తావించేలా ఉపముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారు. ఏపీ విభజన సమస్యల పరిష్కారం, రాష్ట్రానికి మరిన్ని నిధులు సాధించేలా లోక్‌సభలో పలు అంశాలు ప్రస్తావించేలా నిర్దేశిస్తున్నారు. ఇదే స్ఫూర్తితో చట్టసభల్లో మరింత అంకితభావంతో జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా బాధ్యతలు నిర్వర్తిస్తామని తీర్మానించారు. ఈ తీర్మానాన్ని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి ప్రవేశపెట్టగా, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ బలపరిచారు.

అనంతరం పార్టీ ఎమ్మెల్సీ హరిప్రసాద్‌తో కలిసి అనకాపల్లి జిల్లా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. 'విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర పెద్దలతో జనసేన అధినేత చర్చించారు. స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం రూ.11 వేల కోట్లు సహాయం చేసిందంటే సీఎం, డిప్యూటీ సీఎంల కృషి ఫలితమేనని కార్యవర్గ సమావేశంలో తీర్మానించాం. స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతుందన్నారు' అని వివరించారు.

## ఆరోగ్యశాఖలో పదోన్నతుల పండుగ



స్వర్ణసాగరం అమరావతి

ప్రభుత్వ వైద్య కళాశాల్లో ప్రొఫెసర్ల కొరతను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలతో 63 మందికి పదోన్నతి లభించింది. జాతీయ వైద్య సంఘం నియమాల మేరకు వివిధ కళాశాలల్లో ప్రొఫెసర్ల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం నిబంధనలు సడలించింది. నిబంధనల ప్రకారం అసోసియేట్ ప్రొఫెసర్‌గా మూడేళ్ల పనిచేసిన వారు మాత్రమే ప్రొఫెసర్ పదోన్నతికి అర్హులు. అయితే ప్రభుత్వం దీన్ని సడలిస్తూ.. ఒక ఏడాది అనుభవమున్న అసోసియేట్ ప్రొఫెసర్లను కూడా ప్రొఫెసర్లుగా నియమించేందుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు 11 క్లినికల్ విభాగాలు, 2 నాన్ క్లినికల్ విభాగాల్లో 63 మందిని డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) పదోన్నతికి సిఫారుసు చేసింది. ఈ విధంగా పదోన్నతి పొందిన ప్రొఫెసర్లకు పోస్టింగులు ఇచ్చేందుకు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకమార్ ఆమోదం తెలిపారు. పదోన్నతి పొందిన వారిలో 35 మంది కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో, 38 మంది పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పని చేయడానికి అంగీకరించగా.. వారందరికీ పోస్టింగ్‌లు ఇచ్చారు. కాగా, ఆరోగ్యశాఖలో సుదీర్ఘకాలంగా పదోన్నతికి నోచుకోని డిప్యూటీ డైరెక్టర్ల (డీడీ)కు ఎట్టకేలకు ప్రమోషన్ లభించింది. సర్వీసు నిబంధనల ప్రకారం రెండేళ్లు డీడీగా పనిచేసిన వారు జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతికి అర్హత లభిస్తుంది. అయినా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో పనిచేస్తున్న ఐదుగురు డీడీలు 20 ఏళ్లుగా పదోన్నతి కోసం ఎదురుచూస్తున్నారు. మరో ఇద్దరు 11 ఏళ్లుగా పదోన్నతి లేక ఇబ్బంది పడుతున్నారు. కాగా, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌లో డిప్యూటీ డైరెక్టర్లుగా ఉన్న రాజాభాను, పాండురంగప్రసాద్‌కు జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతులు కల్పించి, పోస్టింగ్స్ ఇచ్చారు.

## పార్టీ విస్తరించేది ఎలాగా..

స్వర్ణసాగరం విజయవాడ

ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2024 ఎన్నికల పరిస్థితులు వేరు. 2029లో జరగబోయే పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఎందుకంటే 2024కు ముందు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నడూ అధికారంలో ఉండలేదు. అదే సమయంలో ఆయనపై జనంలో కూడా బాగా హోప్స్ ఉన్నాయి. పవన్ కల్యాణ్ నీతి మంతుడు. నిజాయితీ పరుడు. రాజకీయాల్లో అవినీతి చేసి డబ్బులు సంపాదించాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ అదే నిజం. ఎందుకంటే ఆయన సినిమాల ద్వారానే తన ఆదాయాన్ని సంపాదించుకుంటారు.

# వ్యాయామ ఉపాధ్యాయుల సృష్టికర్త ముజీర్





### వెల్లువెత్తిన అభిమానం

### తమ గురువుకు సన్మానం చేసిన విద్యార్థులు

ఇందుకూరుపేట స్వర్ణసాగరం ఆగస్టు 28

ఆయనొక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడంలో ఆయన కృషి అమోఘం అతను పనిచేసిన ప్రతిచోట క్రీడలలో జాతీయస్థాయిలో బహుమతులు సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందిఇందుకూరుపేట మండలంలో ముజీరంటే తెలియనివారు ఎవరు ఉండరనడంలో సందేహం లేదు మండలం లోనినరసాపురం యం వి ఆర్ ఆర్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న షేక్ ముజీర్ వ్యాయామ ఉ పాధ్యాయుల నిర్మాణంలో సృష్టికర్తఅని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు . ఉపాధ్యాయుడు అనగా విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి పదును పెట్టగల సమర్థత గలవాడే ఉపాధ్యాయుడు, వీటన్నిటిని కలబోసిన క్రీడాకారుడుగా ఖో ఖో మరియు లాంగ్ జంప్ లో రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో పతకాలు సాధించడమే కాకుండా తన విద్యార్థులను జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించేలాగా కృషి చేసి సఫలీ కృతుడు అయ్యారు. తన క్రీడాకారులు క్రీడల వరకే పరిమితం కాకుండా వారు భవిష్యత్ లో స్థిర పడాలి అని తన విద్యార్థులకు మార్గదర్శకం చేస్తూ తను ఏవిదంగా అయితే వ్యాయామ ఉపాధ్యాయుడు గా సంపాదించాడో వారి విద్యార్థులను కూడా వ్యాయామ ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించడంలో సఫలీ కృతులు అయ్యారు. ఈ రోజు తను పని చేస్తున్న పాఠశాల యం వి ఆర్ ఆర్ ఉన్నత పాఠశాలకు వచ్చి షాల్, బొకే, పూలమాల, స్వీట్స్, ఫ్రూట్స్ మరియు "థ్యాంకు ముజీర్ సార్ "అని ప్రింట్ చేసిన కేక్ తెచ్చి తన గురువు ముజీర్ గారిని గొప్పగా సన్మానం చేయడం జరిగింది. నేటి విద్యార్థులు గురువులను గౌరవించడం చాలా అరుదు అలాంటిది తన గురువును గొప్పగా సన్మానం చేయడం గొప్పవిషయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నాగేశ్వరరావు , పాఠశాల సిబ్బంది ముజీర్ ను అభినందించి ఉద్యోగం సాధించిన విద్యార్థులను ఆశ్వీర్వదించారు. పాఠశాల విద్యార్థులు ఈ విద్యార్థులను చూసి ఇన్స్పైర్ అయ్యారు వారికి విద్యార్థులు ఆల్ ది బెస్ట్ చెప్పారు

## కోడూరులో వినాయక చవితి వేడుకలు



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 28

మండలంలోని కోడూరు గ్రామంలో వినాయక చవితి వేడుకలు పలుచోట్ల నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. కోడూరు కెనరా బ్యాంక్ సమీపంలో అనేక సంవత్సరాలుగా వినాయక ప్రతిమను ఏర్పాటు చేసి పూజలు చేయడం ఆనవాయితీగా కొనసాగుతుంది. అర్చకులు మాచవోలు చంద్రశేఖరం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గురువారం నిమజ్జన కార్యక్రమం చేపట్టారు

## గోవిందరాజపురంలో అన్నదానం నిర్వహించిన జనసేన సమన్వయ నేత బొబ్బేపల్లి



మనుబోలు స్వర్ణ సాగరం ఆగస్టు 28

సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో గోవిందరాజుపాలెం వద్ద వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిపారు.

ఆయన మాట్లాడుతూ వినాయకుని కృపాకటాక్షాలతో రాష్ట్ర నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దైవాన్ని ప్రార్థించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు ముత్తుకూరు మండల నేతలు రహీం ఎస్ శ్రీహరి జి ఆనంద్ జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ల్యాప్టాప్లు, సెల్ఫోన్ల దొంగల ముఠా అరెస్ట్

### ఎస్పీ హర్షవర్ధన్ రాజు మన్ననలు అందుకున్న పోలీస్ యంత్రాంగం



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 28

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మనోహరాచారి పర్యవేక్షణలో రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాసరావు ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటు చేసి చాకచక్యంతో ముద్దాయిలను పట్టుకున్నారు. రేణిగుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రెస్ మీట్ లో పాల్గొన్న ఏఎస్పీ రవి మనోహరాచారి, ఏర్పేడు మండలంలోని ఐఐటి తిరుపతి కాలేజీలో ఇటీవల వరుస ల్యాప్టాప్లు దొంగతనానికి గురయ్యాయి. ఏర్పేడు పోలీసులు దొంగల ముఠాను చాకచక్యంగా దొంగలను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుండి సుమారు 8 లక్షల రూపాయల 15 ల్యాటప్ లు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం పరుచుకున్నారు. వీరు తమిళనాడుకు చెందిన తమిళ్ సెల్వన్, కోయంబత్తూరు కు చెందిన వీరస్వామి గణేష్ గా గుర్తింపు. నిందితులు అనేక దొంగతనాల కేసుల్లో నిందితులుగా ఉన్నట్టుగా పోలీసులు తెలిపారు. వీరిపై తొమ్మిది కేసులు నమోదై ఉన్నట్లు ప్రెస్ మీట్ ముఖంగా పోలీసులు తెలిపారు. వీరు బెంగళూరు, చెన్నై, నాగపూర్, జోధ్ పూర్ వంటి నగరాల్లోను ల్యాపుప్ దొంగతనాలకు పాల్పడినట్టు తెలిపారు, ముఠాను పట్టుకుని విద్యార్థుల ల్యాప్టాప్ లు రికవరీ చేసిన పోలీసు బృందానికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని



సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 28

పెంచిన విద్యుత్ చార్జీలు సర్చార్జీలు ట్రూ అఫ్ చార్జీలు స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలంటూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవ సందర్భంగా ఇసుక పాలెం లో నిరసన చేపట్టారు. సిపిఎం శాఖ కార్యదర్శి బండి శివుడి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దీక్ష దినం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను అమలు చేయాలని నిరసనలతో హెచ్చరించారు. ఈ నిరసనలో సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మండల కమిటీ సభ్యులు పచ్చ మధు వినమాల కొండయ్య మోచర్ల రాజయ్య జనార్దన్ వీరయ్య బి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## ఓజిలి రెడ్డి యువత ఆధ్వర్యంలో వైభవంగా గణనాథుని ఊరేగింపు



స్వర్ణ సాగరం ఓజిలి ఆగస్టు 28:

మండల కేంద్రమైన ఓజిలి గ్రామంలో రెడ్డి యువత ఆధ్వర్యంలో వినా యక చవితి పర్వదిన నాన్ని బుధవా రం ఘనంగా నిర్వ హించారు. గురువారం గణనాథుని విగ్రహాన్ని తప్పెట్ల తాళాల మధ్య ట్రాక్టర్ పై గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా ఇంటిల్లిపాదిగా మహిళలు గణనాథునికి హారతులు ఇచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుగొండ సహకార సంఘం డైరెక్టర్ అలిమిలి మల్లికార్జున్ రెడ్డి, పిండుకూరు సురేందర్ రెడ్డి ఎద్దల వినేష్ రెడ్డి, మైలాం మధు రెడ్డి, విష్ణు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి,ఇంకా పలువురు రెడ్డిస్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్ట వడ్డి పల్లి లో వినాయకుని ప్రతిష్ట పూజ కార్యక్రమం





స్వర్ణ సాగరం ప్రతినిధి దక్కిలి

దక్కిలి మండలం మిట్ట వడ్డీపల్లి లో వినాయకుని ప్రతిష్ట పూజా కార్యక్రమం వేదమంత్రాలు తాళమేళాలతో తో పూజా కార్యక్రమం జరిగినది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మిట్టవడ్డీ పల్లి గ్రామస్తుల సమక్షంలో ప్రతిష్ట పూజ నిర్వహించడం జరిగినది. భారతీయులకు అత్యంత ముఖ్యమైన పండుగలు లో ఇది ఒక పండుగ. పార్వతి, పరమేశ్వరులు. కుమారుడైన వినాయకుని పుట్టినరోజు నే వినాయక చవితి జరుపుకుంటారు. అదేవిధంగా మా గ్రామంలో కూడా జరుపుకుంటూ ఈ సంవత్సరం ఎక్కువమంది దాతలు ముందుకు రావడంతో కొంచెం భిన్నంగా మొదటి రోజు ప్రతిష్ట నుంచి ఐదవ రోజు నిమజ్జనం వరకు నిత్య అన్నదానం జరిపించడం జరుగుతుంది. ఈ ఐదు రోజులు ప్రతిరోజు సాయంత్రం 7 గంటల నుండి 10 గంటల వరకు దేవుని సన్నిధిలో భజన కార్యక్రమం జరుగును అదేవిధంగా ఐదు రోజులు జరిగే అన్నదాన కార్యక్రమాన్ని అందరూ ఆహ్వానితులే ఈ అన్నదానం కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కమిటీ సభ్యులను గ్రామస్తులను కోరుకుంటున్నాము.౦

## శ్రీ అభయ వినాయకుని సన్నిధిలో వినాయక ట్రేడర్స్ అన్నదానం

### దర్శనార్థం విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం







రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 28


రేణిగుంట పట్టణ జిఎం వీధి లో శ్రీ అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు గురువారం మధ్యాహ్నం వినాయక ట్రేడర్స్, వినాయక బిల్డర్స్ యాజమాని పల్లపు కిషోర్ వారి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. శ్రీ అభయ వినాయక అసో యేషన్ సభ్యులు భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టారు. పల్లపు కిషోర్ కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వామివారిని రష్ హాస్పిటల్ అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, డిసిసిబి మాజీ అధ్యక్షుడు సిద్ధగుంట సుధాకర్ రెడ్డి వేర్వేరుగా దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు అతిథులను స్వాగతం పలికి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయ వినాయక అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, ముఖ్య సలహాదారులు జూలియన్ రాజు కమిటీ సభ్యులు సుమన్, పవన్, కళ్యాణ్, దినేష్, ప్రభు, నూతన్, గాలి రఘు, ఈ పి సురేష్, మస్తాన్, గణేష్, ధనుంజయ, ప్రదీప్, సురేష్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## "విఘ్నేశ్వరుని పూజలతో తరించిన భక్తులు"

### ముంగల దొరువుఆలయాన్ని సందర్శించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి

### నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు





తోటపల్లి గూడూరు ఆగస్టు 28

మండల వ్యాప్తంగా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వాడవాడలవిఘ్నేశ్వరుని పూజలతో భక్తులువినాయక వ్రత సంకల్పం ద్వారా తమ భక్తిని చాటుకున్నారు. ముంగల దొరువువినాయక ఆలయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సందర్శించి పూజలు జరిపారు.స్థానిక నేత మొగిలిగుంట పోతన సోమిరెడ్డిని ఘనంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో సత్కరించారు.సోమిరెడ్డి భక్తులతో వినాయక చవితి పై ముచ్చటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలునిత్యం కాపాడాలని దైవాన్ని కోరుతున్నట్లు తెలిపారుఈ గ్రామంలో మొదటి నుంచి అందరూ సమైక్యంగా తమ తమ వంతు విరాళాల ద్వారా వినాయక ఉత్సవాలు జరుపుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఎమ్మెల్యే తో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్రవెంకటాచలం నేతకుకాల నాగేంద్రబాబు స్థానిక భక్తులు పాల్గొన్నారు

## అభ్యాస అకాడమీ సాట్ బ్రోచర్ ఆవిష్కరణ



నెల్లూరు స్వర్ణ సాగరం ఆగస్టు 28

నెల్లూరు నేతాజీ పైలెట్ పాఠశాలలో అభ్యాస అకాడమీ సాటు పరీక్ష బ్రోచర్ని విడుదల చేశారు. మూడో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులు సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఆబ్జెక్టివ్ టైపులో మన స్టేట్ సిలబస్ పై పరీక్షలు రెండు దశలలోనిర్వహిస్తున్నట్లు వివరించారు పాఠశాల జిల్లా స్థాయి స్టేట్ ఫస్ట్ రూ 10,000 సెకండ్ రూ 5000 ప్రైస్

రూ 3000 ప్రతి జిల్లా ఫస్ట్ కు రూ వెయ్యి రూపాయలు హైదరాబాదులో నిర్వహిస్తున్న అభ్యాస అకాడమీ ద్వారా ఎంపిక చేయబడతారని తెలిపారు ఈ పరీక్షలు అక్టోబర్లో పాఠశాల స్థాయిలో నవంబర్లో జిల్లా స్థాయిలో జరుగుతాయన్నారు ఈ కార్యక్రమంలో అపస్మా స్టేట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ జిల్లా ట్రెజరర్ పీవీ కృష్ణారావు సిటీ వైస్ ప్రెసిడెంట్ శంకర్ అభ్యాస అకాడమీ జోనల్ కన్వీనర్ సాయి పాల్గొన్నారు

## నేడేపేడూరు వ్యవసాయ పరపతి సంఘం ఆత్మీయ సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

తోటపల్లి గూడూరు సాగరం ఆగస్టు 28

ఇటీవల మండలంలోని పేడూరు వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్ష పాలకవర్గ సభ్యుల ఎంపిక నిర్వహించడం జరిగింది. ప్రమాణ స్వీకారం కూడా చేశారు ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని అభినందించే కార్యక్రమంలో భాగంగా అభినందన సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు

## శ్రీకాళహస్తిలో భవన నిర్మాణ కార్మికుడు గుండెపోటుతో మృతి



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణంలో దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. భవన నిర్మాణ కార్మికుడు గుండెపోటుతో మరణించారు. శాంతి నగర్ నివాసి అయిన శ్రీ పోలయ్య (50) భవన నిర్మాణ రంగ కార్మికునిగా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గురువారం నాడు పెళ్ళకూరు మండలం నెలబల్లి గ్రామంలో ఒక ఇంటి నిర్మాణంలో సెంట్రింగ్ పనులు నిర్వహిస్తుండగా ఆయనకు గుండెపోటు వచ్చింది. సహచర కార్మికులు వెంటనే స్పందించి ఆయనను శ్రీకాళహస్తి పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం, మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే శ్రీ పోలయ్య మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ పోషకుడిని కోల్పోయిన ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషాద సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

## శ్రీకాళహస్తిలో తెదేపా వినాయక చవితి వేడుకలు



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వినాయక పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పలు వార్డులలో తెలుగుదేశం పార్టీ నాయకుడు నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సంబంధిత వార్డు ప్రజలు తెలుగుదేశం నాయకులను ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నాగమల్లి దుర్గాప్రసాద్, వి. బాలాజీ, నాగమల్లి వినయ్ కుమార్, కిషోర్, సాయి, మస్తాన్, ఈశ్వర్, కోలా గోవర్ధన్, కిరణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో: వినాయక పూజలలో తెలుగుదేశం నాయకులు.

## గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 28

వినాయక చవితి సందర్భంగా కనిగిరి పట్టణంలోని వినాయకుడుకు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్విఘ్నంగా ముందుకు సాగాలని, ప్రకృతి వైపరీత్యాలు,ప్రమాదాలు లేకుండాప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని కోరుకున్నట్టు ఆయన తెలిపారు.

# బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల 25వ వర్ధంతి

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల త్యాగాలకు సాక్షిగా అదానీ స్మార్ట్ మీటర్లను అడ్డుకుంటామని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. శ్రీకాళహస్తిలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ కూడలిలో గురువారం వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు, విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ, బషీర్ బాగ్ విద్యుత్ పోరాటంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ముగ్గురిని బలిగొని నేటికి సరిగ్గా 25 సంవత్సరాలు పూర్తవుతున్నాయని తెలిపారు. ఆ ఘటన ఫలితంగా చంద్రబాబు అధికారాన్ని కోల్పోయారని గుర్తు చేశారు. ప్రపంచ బ్యాంకు, కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా అప్పట్లో చంద్రబాబు పాలన కొనసాగించారని విమర్శించారు. నేడు కూడా అదే విధానాన్ని అనుసరిస్తూ ఓటమికి మరింత చేరువవుతున్నారని హెచ్చరించారు. ప్రజలపై అదానీ స్మార్ట్ మీటర్లు, అదనపు విద్యుత్ చార్జీల భారాన్ని మోపడం మానుకోకపోతే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని అన్నారు. అనంతరం అదానీ స్మార్ట్ మీటర్లను అడ్డుకుంటామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, సంక్రాంతి వెంకటయ్య, వెంకటేష్, అన్వర్ బాషా, లాల్ బాషా, సిపిఐ నేతలు గోపి, మించిల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి వైష్ణవి కోనేరు వద్ద సీపీఐ అన్నదాన కార్యక్రమం

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రసిద్ధ వైష్ణవి కోనేరు వద్ద వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీపీఐ పార్టీ నాయకులు జనమాల గురవయ్య , మణికంఠ , మునిరాజా , మునివేలు , తదితరులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, అన్నదానాన్ని ప్రారంభించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చారులత మరియు ఇతర మహిళా కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు, స్థానికులు ఈ



అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం పట్టణ ప్రజలందరినీ ఆకట్టుకుంది. సీపీఐ పార్టీ నాయకులు ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటారని ఈ కార్యక్రమం మరోసారి చాటి చెప్పింది. పండుగ వాతావరణంలో అందరికీ అన్నదానం అందించడం ద్వారా సామాజిక సమరసతను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. స్థానిక ప్రజలు సీపీఐ పార్టీ సేవా భావాన్ని ప్రశంసించారు.

# నూతన అన్నదాన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే మురళీమోహన్

కాణిపాకం, ఆగస్టు 28 స్వర్ణ సాగరం



కాణిపాకంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి వేడుకలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి , చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె. మురళీమోహన్ , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తరువాత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలతో కలిసి నూతనంగా నిర్మించిన అన్నదాన భవనాన్ని ప్రారంభించి, అక్కడి సౌకర్యాలను



పరిశీలించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన సత్రంలో ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్నదాన భవనాన్ని ఆధునికంగా నిర్మించామన్నారు. అన్నదానం మరింత విస్తృత స్థాయిలో జరిగేలా అన్ని చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం మండల అధ్యక్షుడు గంగారావు హరిబాబు నాయుడు, జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, సింగల్ విండ అధ్యక్షుడు శేషాద్రి నాయుడు, మనోహర్ నాయుడు మనీ నాయుడు పూర్ణచంద్రరావు మధుసూదన్ రావు, పూతలపట్టు నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో ప్రముఖులు

కాణిపాకం , ఆగస్టు 28 స్వర్ణ సాగరం

గణనాధుని సేవలో ప్రముఖులు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న ఒరిస్సా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మురహరి శ్రీ రామన్ , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, మరియు తెలంగాణ రాష్ట్ర ఐజి నవీన్ చంద్ వీరికి , స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఏ ఈ ఓ రవీంద్ర బాబు, ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



### వరసిద్దుడుకి రాష్ట్ర ప్రభుత్వం తరపున

# దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రాల సమర్పణ

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోల్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తో కలిసి ఊరేగింపు**

కాణిపాకం , ఆగస్ట్ 28 స్వర్ణ సాగరం



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా కాణిపాకం అతిథి గృహం నుండి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి , రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ,చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , ఎస్పీ మణికంఠ చందోల్ , పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ కు ఆలయ సాంప్రదాయబద్ధంగా పరివట్టం కట్టి, తలపై పట్టు వస్త్రాలు, పూలమాలలు ఉంచారు ఆలయ అర్చకులు. తరువాత వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ మహాద్వారం వద్ద వీరికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలకగా, ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామి వారిని దర్శించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వేదపండితులు వీరికి వేదాశీర్వచనం అందించగా, ఆలయ ఈవో పెంచల కిషోర్ శేషవస్త్రాలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాలను అందజేశారు. తరువాత ఆలయ కళ్యాణమండపంలో నిర్వహించిన గణపతి వ్రత కల్పంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోల్,





చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ మరియు ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు గంగారాపు హరిబాబు నాయుడు, జడ్పీటిసి వి. సుచిత్ర కన్నయ్య నాయుడు, సింగల్ విండో అధ్యక్షుడు శేషాద్రి నాయుడు, మనీ నాయుడు, మనోహర్ నాయుడు, పూర్ణచంద్రరావు, మధుసూదన్ రావు,ఇతర ప్రజాప్రతినిధులు భక్తులతో కలసి పూతలపట్టు శాసన సభ్యులు మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభం దగ్గర ధ్వజ పటమునకు ప్రత్యేక పూజలు



కాణిపాకం , ఆగస్టు 28 స్వర్ణ సాగరం

ధ్వజస్తంభం దగ్గర ధ్వజపటంమునకు ప్రత్యేక పూజలు. కాణిపాకం శ్రీ వరసిద్ధి స్వామివారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 9:30 గంటల నుండి10:10 గంటల మధ్య స్వాతి నక్షత్రయుక్త శుభ తులా లగ్నం నందు ధ్వజారోహణం సందర్భంగా





ధ్వజస్తంభం దగ్గర ధ్వజపటంమునకు ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజ పటమును ఎగరవేసి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానించడం జరిగినది, తరువాత ధ్వజస్తంభం ప్రత్యేక అభిషేకం, హారతులు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, జగన్నాథ్ రెడ్డి, స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు, ఆలయ ఉభయదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి

**కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్**

స్వర్ణ సాగరం డోర్నకల్ ఆగస్టు 28 :



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పెన్నిధి అని, కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం ఆయన డోర్నకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణలక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక వినూత్న పథకాలను అమలు చేస్తోందనీ అన్నారు. ముఖ్యంగా కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి అండగా నిలవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. చెక్కుల పంపిణీ అనంతరం అధికారులు, ప్రజలతో సమీక్ష సమావేశం జరిపారు.. ప్రతి గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ఇందిరమ్మ ఇండ్ల డేటా అప్డేట్ చేయడంలో నిర్లక్ష్యం వహించవద్దని ఆయా కార్యదర్శిలకు అధికారులకు ఆదేశించారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో మందుల కొరతపై అందిన ఫిర్యాదు మేరకు తనిఖీ జరిపారు.సీజనల్ వ్యాధుల వేళ మందులు అందుబాటులో ఉంచుకోవాలనీ, పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. తర్వాత గురుకుల మైనార్టీ పాఠశాల సందర్శించి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు.జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించిన విద్యార్థినిని అభినందించారు.జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్,ఇంచార్జ్ కాలం రవీందర్,కాంగ్రెస్ నాయకులు సుమీర్ జైన్,శీలం శ్రీనివాస్,మాద శ్రీనివాస్,హనుమ,మల్లం అనిల్,డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, వేంకన్న, రెడ్డబోయిన శంకర్,ఖాదర్ బాబా, ఏపూరి రమణయ్య,మామిడి నాగరాజు,మహిళ అధ్యక్షురాలు కళావతి, ఫరీద్, తదితరులున్నారు.

## శ్రీ వినాయక చవితి ఉత్సవాలు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి మండలం అమ్మపాలెం గ్రామంలో భక్తి శ్రద్ధలతో ఏర్పాటు చేయబడిన శ్రీ విఘ్నేశ్వర స్వామి విగ్రహాన్ని మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీమతి బియ్యపు వాణిరెడ్డి దర్శించుకొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు సమర్పించి, హారతి ఇచ్చి, స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వాణిరెడ్డి గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వినాయక చవితి పండుగ అందరికీ సుఖసంతోషాలను, సంపదలను ప్రసాదించాలని కోరుకున్నారు. విఘ్నేశ్వరుని ప్రతిష్టాపన నుండి నిమజ్జనం వరకు అన్ని కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. గ్రామంలో ఉత్సాహభరితమైన వాతావరణం కనిపించింది. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కందటి ఈశ్వర్ రెడ్డి, రఘు కేశవ రెడ్డి, చంద్ర రెడ్డి, శివ రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.



## పర్యావరణ గణపయ్యకు జేజేలు...





కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 28

కనిగిరి కాకి పిచ్చుక పాఠశాలలో సోమవారం వినాయక చతుర్థి సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఈ విషయంపై చిన్నారులకు చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పాఠశాల డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ అభిప్రాయబడినారు. చిన్నారులు గణపతి పాటలు పాడి జేజేలు పలికి సంబరాలు చేసుకున్నారు. తదుపరి చిన్నారులు సాంప్రదాయ ఆటలాడినారు. ప్రవీణ్ కుమార్ చిన్నారులకు కావు కావు పద్యము దృశ్య రూపంలో చేయించి అలరించినారు. అనంతరం బంగారపు ఉంగరం కథను చెప్పి అందులో నీతిని చిన్నారులకు బోధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తొట్టాంబెడు మండలం చిట్టాత్తూరు గ్రామ సమావేశం





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తొట్టాంబెడు మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య చిట్టాత్తూరు గ్రామానికి విచ్చేసి, గ్రామస్తులతో సమావేశమయ్యారు. అర్జునవాడ గ్రామంలో జరుగుతున్న వినాయక విగ్రహాల నిమర్జన కార్యక్రమం సందర్భంగా తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. నిమర్జనం జరుగుతున్న ప్రదేశంలోకి అధిక సంఖ్యలో ప్రజలు ఒకేసారి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా చిన్న పిల్లలను వారి తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. నీటిలో దిగేవారు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించాలని, నిమర్జనం జరుగుతున్న ప్రాంతంలో నిపుణులైన ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలకు సూచించారు. అలాగే, డీజేలు, బాణసంచా వంటివి నిషేధించాలని, నిమర్జన కార్యక్రమం ప్రశాంతంగా, అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించాలని తిమ్మయ్య నొక్కి చెప్పారు. నిమర్జనం పూర్తయిన తర్వాత అందరూ సురక్షితంగా తిరిగి రావాలని, ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని తిమ్మయ్య విజ్ఞప్తి చేశారు.

## వినాయక చవితి.. ఓ యువకుడు దాతృత్వం



స్వర్ణసాగరం- ఏర్పేడు ఆగష్టు 28

ఏర్పేడు మండలంలోని చింతలపాలెం గ్రామంలో యువకుడు గొర్రె భాను ప్రసాద్ స్వగ్రామానికి తమ వంతు సేవలు అందించాలనే ఆలోచన ఆచరణగా మారి, గత రెండేళ్ల క్రితం నుండి స్వగ్రామమైన చింతలపాలెంలో వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకొని విగ్రహ ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు తన సొంత వ్యయంతో నిర్వహించడం జరుగుతున్నది. ఈ క్రమంలో రెండవ రోజు గురువారం పెద్ద ఎత్తున గ్రామంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు జన్మస్థలమైన తన గ్రామానికి తమ వంతు సేవా కార్యక్రమాలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతానని అన్నారు.

# ల్యాప్ ట్యాప్ దొంగల ముఠా అరెస్ట్..!




## -చేదించిన ఏర్పేడు పోలీసులు.

స్వర్ణసాగరం-ఏర్పేడు:

ఏర్పేడు సమీపంలోనున్న ఐఐటి లో ఇటీవల జరిగిన ల్యాప్ ట్యాప్టాం గతనాలకు పాల్పడిన వ్యవస్థీకృత ముఠాను పట్టుకోవడంలో ఏర్పేడు పోలీసులు ఘనవిజయం సాధించారు. ఈ దొంగతనాలపై నిందితులను చేదించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలు ఇవ్వడంతో, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి పర్యవేక్షణలో రేణిగుంట ఎస్డీపిఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై ఎన్. శ్రీకాంత్ రెడ్డి, పిఎస్ఐ ఇమామ్ హుస్సేన్, డబ్ల్యూపీఎస్ఐ వెంకటలక్ష్మి, పిసి లు రాజశేఖర్, భారుషా, మహేంద్ర బాబు, మణి, మునీంద్ర, కార్తీక్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి బుధవారం సాయంత్రం 6.30గం. తిరుపతి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్లో మంజునాథ హోటల్ వద్ద మొదటి ముద్దాయి తమిళ సెల్వన్ (28సం.) ను, రెండవ ముద్దాయి వీరస్వామి గణేషన్(34సం.) రాత్రి 8:30 కి తిరుపతి రైల్వే స్టేషన్ ముందు అరెస్టు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి రేణిగుంట లోని ఓ ప్రైవేట్ హోటల్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఏర్పేడు ఐఐటీలో లాప్టాప్ ల దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందం బుధవారం సాయంత్రం చేదించడం జరిగిందని వీరు నుండి 15 లాప్టాప్ లు, 3 సెల్ ఫోన్లు, ఒక పెన్ డ్రైవ్ (వీటి మొత్తం విలువ సుమారు రూ 8 లక్షలు) స్వాధీనం చేసుకోబడిందని, వీరులో ఒకరు చెన్నైకు చెందిన తమిళ్ సెల్వన్ అనే వ్యక్తి కాగా మరొకరు కోయంబత్తూర్ కు చెందిన వీరాస్వామి గణేషన్ గా నిర్ధారణలో తేలిందన్నారు. తమిళ్ సెల్వన్ గతంలో బెంగళూరు, చెన్నై, నాగపూర్, జోద్పూర్, భోపాల్ వంటి నగరాల్లో లాప్టాప్ లు దొంగిలించి పోలీసులకు పట్టుబడిన అనుభవం ఉన్నవారిగా తేలిందన్నారు. తమిళ్ సెల్వన్ ఐఐటి, మెడికల్ కాలేజీ మరియు ఇంజనీరింగ్ కాలేజీ వంటి విద్యా సంస్థల హాస్టల్లోకి నకిలీ పేర్లతో వెల్లి విద్యార్థుల రూములలో లాప్టాప్ లు దొంగిలించేవాడిని ఇతనికి వీరస్వామి గణేషన్ సహాయం చేస్తూ దొంగతనాలు చేసిన లాప్టాప్ లు అమ్మే పనిలో ఉండేవాడని తెలిపారు. వ్యవస్థీకృత ముఠాను పట్టుకుని విద్యార్థుల ల్యాప్టాప్ లను రికవరీ చేసిన పోలీసు బృందానికి ఎస్పి హర్షవర్ధన్ రాజు ప్రత్యేక అభినందనలు తెలిపి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

# జిల్లా పరిషత్ పాఠశాల లో ఎయిడ్స్ నివారణ కార్యక్రమం నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ







స్వర్ణసాగరం తవణంపల్లి ఆగస్టు-28

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి జిల్లా ప్రాథమిక పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, కోర్ స్వచ్ఛంద సంస్థ చిత్తూరు ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్ స్కూల్, ఐ ఈ సి క్యాంపింగ్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 ఏ ఆర్ టి మందులు, ఏపీ ఎస్ ఏ సి ఎస్ ఏపీపీ, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కోర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.సద్దాం మరియు ఓఆర్డబ్ల్యు ద్రాక్షాయిని సుజాత, ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

# శ్రీసిటీ-ఐమాప్ పరిశ్రమచే కంప్యూటర్లు వితరణ

శ్రీసిటీ,స్వర్ణ సాగరం ఆగస్టు 28, 2025:

శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో స్థానిక ఐమాప్ పరిశ్రమ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా పుత్తూరు మండలంలోని పిల్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు 7.5 లక్షలు విలువచేసే 15 కంప్యూటర్లు వితరణ ఇచ్చింది. గురువారం కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఐమాప్ మేనేజింగ్ డైరెక్టర్ టయుజో ఇవామీ ఆధునికరించిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి, కంప్యూటర్లను కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ కు అంద జేశారు. ఐమాప్ సి ఎఫ్ ఓ హరిహరన్, హెచ్ఆర్ మేనేజర్లు రాజీవ్, సుప్రియ, శ్రీసిటీ ఫౌండేషన్ ప్రతినిధి సురేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇవామీ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల మౌళిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఐమాప్ మరిన్ని కార్యక్రమాలు చేపడుతుం దన్నారు. కంప్యూటర్లు వితరణ పట్ల కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఐమాప్ యాజమాన్యానికి, శ్రీసిటీ ఫౌండేషన్ కు కృత్ఙతలు తెలిపారు. ఈ నూతన సదుపాయం కళాశాలలోని సివిల్, మెకానికల్ విభాగంలో 300 మంది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.కాగా, గడిచిన ఐదు సంవత్సరాలలో పలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో వసతుల కల్పనకు ఐమాప్ సంస్థ తమ సీఎస్సార్ నిధులలో సుమారు 1.8 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఇది కాకుండా, శ్రీసిటీ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) కు అంబులెన్స్ వితరణ, తిరుపతిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్టీల్ టెస్టింగ్ కోసం యూనివర్సల్ టెస్టింగ్ మెషిన్, మూడు డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ఏర్పాటు, జిల్లా అగ్నిమాపక శాఖలో వనరుల పెంపుకు నిధుల సాయం వంటి కార్యక్రమాలు చేపట్టింది.








# నీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తాం:మున్సిపల్ చైర్మన్అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 28



నీటి సమస్యకు శాస్విత పరిస్కారం ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.సమస్య పరిష్కారం కార్యక్రమంలోని భాగంగా గురువారం ఎనిమిదవ వార్డులోని వడ్డె పాలెంలో చైర్మన్ పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోగా సుమారు ఆరు నెలల నుండి గతంలో కొత్తూరు నుండి వచ్చే బోరు నీరు ఆగిపోయిందని అప్పటినుండి నీటి కోసం చాలా ఇబ్బంది పడుతున్నామని,ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని సరిగా సరఫరా చేయడం లేదని చైర్మన్ దృష్టికి తేగా చైర్మన్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పిలిపించి అనధికారికముగా ఉన్న బోరును పూడ్చివేసిన హైవే అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే వారి ద్వారా బోరు వేయించి నీటిని సరఫరా చేయించాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో



కొత్తూరు ఆంజనేయ స్వామి గుడి వద్ద గల బోరు నుండి పైపుల ద్వారా నీటిని రెండు లేదా మూడు సార్లు పూర్తిగా ఇచ్చేవారని ఈమధ్య కాలంలో హైవే రోడ్డు నిర్మాణంలో బోరు హైవే తాలూకా వారు ముందస్తు చర్యలు తీసుకోకుండా బోర్ ను పూడ్చి వేయడం వలన దాదాపు 6 లేదా 7 నెలల నుండి రెండు లేదా మూడు వార్డు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తను అప్పటినుండి అధికారుల దృష్టిలో పెట్టి కొత్త బోరు కోసం పనిచేస్తున్నామన్నారు.అలాగే వెంటనే హైవే వారి ద్వారా గాని లేదా పురపాలక సంఘం ద్వారా గాని కొత్త బోర్ ను ఏర్పాటు చేసి గతంలో ఆ బోర్ నుండి నీటి వాడే వారందరికీ ఇలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు సరియైన చర్యలు తీసుకుంటామన్నారు.నీటి సమస్యను ఎక్కడ కూడా తల్లేత్త కుండా వెంటనే స్పందిస్తూ ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా చేసే విధంగా పనిచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు ఎమినిటి కార్యదర్శి నసీమా కౌన్సిలర్ జాస్మిన్ ఆజాద్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమర వీరుల సాక్షిగా..
# అదానీ స్మార్ట్ మీటర్లను అడ్డుకుంటాం...



స్వర్ణసాగరం-ఏర్పేడు:-

బషీర్బాగ్ విద్యుత్ అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా ఏర్పేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వామపక్ష పార్టీలు కలిసి జోహార్లు అర్పించారు. ఆదాని స్మార్ట్ మీటర్లు వద్దు.. ట్రూ అప్ చార్జీలు, ఇంధనం సర్దుబాటు చార్జీలు రద్దుకై అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజలను ఐక్యపరిచి పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు రంగయ్య మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో భాగంగా 2000 సంవత్సరం, ఆగస్టు 28న హైదరాబాద్‌లో బషీర్‌బాగ్ వద్ద జరిగిన పోరాటంపై ప్రభుత్వం పోలీసు కాల్పులు జరిపిందని, కాల్పుల్లో విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. నాటి పోరాట ఫలితంగా దాదాపు 15 ఏళ్లపాటు ఏ ప్రభుత్వమూ విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. రాష్ట్ర విభజన అనంతరం టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ట్రూ అప్, ఇందన సర్దుబాటు ఛార్జీల పేరుతో వినియోగదారులపై రూ.వేలాది కోట్లు భారం మోపిందని విమర్శించారు.విద్యుత్ రంగం ప్రైవేటీకరణ కోసం స్మార్ట్ మీటర్లను తెచ్చారని, వాటికి అయ్యే ఖర్చు 25 లక్షల కోట్లు అడ్వాన్స్ రూపంలో ప్రజల నుండే వసూలు చేస్తారన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగి, కరెంటు లేకుండా అంధకారంలో పేదవాడు ఉండే పరిస్థితి వస్తుందని అన్నారు. ప్రస్తుత విద్యుత్ భారాలపై విద్యుత్ అమర వీరుల స్ఫూర్తితో పోరాడాలని ఏర్పేడు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రంగయ్య, కరిముల్లా, వెంకటేశ్వరరావు, రాంబాబు,రాజేంద్ర, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సహజ గుణాలకు సాన పట్టాలి



## - డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి సూచన

స్వర్ణసాగరం-ఏర్పేడు:-

పిల్లల సహజ గుణాలను సాన పట్టాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్.బి సుధాకర్ రెడ్డి కోరారు. ఏర్పేడు మండలం, ఎస్ఓఎస్ బాలల గ్రామంలో గ్రామీణ మహిళల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ఇతరులను అనుసరించి పిల్లలపై ఒత్తిడి పెంచడం మంచిది కాదన్నారు. మహాభారతంలో ద్రోణుడు కౌరవులు, పాండవులు బాల్యంలో వారి గుణాలు, సామర్థ్యం, నైపుణ్యాలను అనుసరించే శిక్షణ ఇచ్చారని వివరించారు. ఏకాగ్రత ఉన్న అర్జునుడికి విలువిద్య, భుజబలం ఉన్న భీమ, దుర్యోధనులకు గదా యుద్ధం నేర్పారని చెప్పారు. మల్లె తీగను పందిరికి అల్లించడం మానేసి తప్ప చెట్టులా చేయడానికి ప్రయత్నించడం వల్ల ప్రయోజనం ఉండదని చెప్పారు. సమాజంలో అవినీతి, అక్రమాలు, అరాచకాలు, అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్న వారు ఒక తల్లి కన్న బిడ్డలే అన్నారు. తల్లి తండ్రులు బాల్యం నుంచే తమ పిల్లలకు నైతిక విలువలు నేర్పిస్తే సమాజంలో అవినీతి తగ్గుతుందన్నారు.గర్భం దాల్చిన తల్లి అప్పటి నుంచే పుట్ట బోయే పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. పిల్లల సంరక్షణ చేస్తూనే వారిని సరిదిద్దడం, నియంత్రించడం, వికాసం కల్పించడంపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ ఓ ఎస్ కుటుంబ బలోపేత కార్యక్రమ ఇంచార్జి సత్యనారాయణ, సహోద్యోగులు మునిరత్నం, వెంకటరమణ,యానిమేటర్లు, అక్కుర్తి, పల్లం, ఉడమలపాడు గ్రామాల నుంచి 80 మంది మహిళలు పాల్గొన్నారు.

# కోవూరు టీఎన్‌సీ సెంటర్ వినాయకచవితి ఉత్సవాలు...

## 25 ఏళ్ల సామాజిక సేవా సంకల్పం

**కోవూరు, స్వర్ణసాగరం, ఆగస్టు 28, 2025:**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు మెయిన్ బజార్‌లోని టీఎన్‌సీ సెంటర్‌లో వినాయకచవితి వేడుకలు 25 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని గుర్తు చేస్తూ, ఈ ఏడాది కూడా అట్టహాసంగా జరుగుతున్నాయి. విద్యావంతులు, వ్యాపారస్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో కూడిన స్థానిక యువత ఈ ఉత్సవాలను కుల,మతాలకు అతీతంగా కలిసికట్టుగా నిర్వహిస్తూ, సామాజిక సేవలో ఓ మైలురాయిని స్థాపించారు.



సామాజిక సేవలో 25 ఏళ్ల స్ఫూర్తి : 1999లో నలుగురైదుగురు యువకులతో మొదలైన ఈ ఉత్సవాలు నేడు 50 మందికి పైగా యువతీ,యువకుల సమిష్టి కృషితో బ్రహ్మాండంగా సాగుతున్నాయి. ఈ సంవత్సరం ప్రత్యేకంగా, పర్యావరణ హిత గణేశుడి ప్రతిమను బెంగళూరు నుంచి తీసుకొచ్చారు. అట్ట, చింతపిక్కల పొడితో తయారై, కెమికల్స్ లేకుండా పర్యావరణంలో సులభంగా కలిసిపోయే ఈ ఎకో-ఫ్రెండ్లీ విగ్రహం ఈ ఉత్సవాలకు కొత్త ఆకర్షణను తెచ్చింది.

ఐదు రోజుల వైభవం, అన్నదానం : ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో 1,200 మందికి అన్నదానం అందించడం ప్రధాన ఆకర్షణ. లడ్డూ వేలంపాటలు ఉత్సాహంగా జరుగుతాయి, గత ఏడాది ఒక లడ్డూ రూ. 1,10,000కు పలికింది. ఈ లడ్డూ కైవసం చేసుకుంటే శుభం జరుగుతుందని భక్తుల నమ్మకం. ఈ వేడుకల్లో వినూత్నమైన గణేశ విగ్రహాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, సందర్శకులను ఆకట్టుకుంటాయి.

సమాజానికి అంకితమైన సేవలు : టీఎన్‌సీ సెంటర్ యువత ఉత్సవాలతో పాటు సామాజిక సేవలోనూ ముందుంటారు. కోవూరులో వరదల సమయంలో పేదలకు దుప్పట్లు, భోజనాలు అందించారు. మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించి పంచిపెట్టడం, జేబీఆర్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారాలు అందించడం, అనాథలకు భోజనాలు సమకూర్చడం వంటి సేవలతో సమాజంలో సానుకూల మార్పులు తెచ్చారు. వేద విద్యార్థులకు సహాయం చేయడం, విపత్తు సమయాల్లో అండగా నిలవడం వారి ప్రత్యేకత.

స్ఫూర్తిదాయక ప్రయాణం : 25 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ ఉత్సవాలు కేవలం వినాయకచవితి వేడుకలకే పరిమితం కాకుండా, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, యువత సమిష్టి కృషికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. "మా లక్ష్యం ఒక్కటేసమాజానికి మంచి చేయడం, అందరినీ ఒక తాటిపైకి తెచ్చి ఆనందాన్ని, శాంతిని పంచడం," అని టీఎన్‌సీ సెంటర్ యువత తెలిపారు. ఈ ఉత్సవాలు కోవూరు ప్రజలకు మాత్రమే కాక, చుట్టుపక్కల గ్రామాల వారికి కూడా స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. పర్యావరణ హితం, సామాజిక సేవ, సామూహిక ఐక్యతను కలగలిపిన ఈ ఉత్సవాలు యువతకు, సమాజానికి ఓ గొప్ప సందేశాన్ని అందిస్తున్నాయి"కలిసి నడిచిన దారిలో గమ్యం ఎప్పుడూ గొప్పగా ఉంటుంది."

# మంత్రి కాకాణిని కలిసిన చిందేపల్లి





**పెళ్లకూరు స్వర్ణసాగరం ఆగస్టు 28.**

మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చిందేపల్లి మధుసూదన్ రెడ్డి బుధవారం నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వం కుట్ర రాజకీయాలలో భాగంగా అక్రమంగా అరెస్టు చేసిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇటీవల విడుదల కావడంతో నెల్లూరులోని ఆయన నివాసంలో మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణిని శాలువాతో సత్కరించి, శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. కూటమి ప్రభుత్వంలో రాజకీయ కక్ష సాధింపులకు పెద్దపీట వేసి ప్రజాస్వామ్య బద్ధమైన పాలనను భూస్థాపితం చేస్తున్నట్లు ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రజాసేవను విస్మరించి కుట్ర రాజకీయాలకు ఆజ్యం పోస్తూ అభివృద్ధిని పట్టించుకోవడంలేదని వెల్లడించారు. రాబోవు కాలంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి జగనన్న స్వరాజ్యాన్ని స్థాపిస్తారన్నారు. వీరి వెంట నాయకులు మోహన్ రెడ్డి ఉన్నారు.

# రాసా ఫుడ్ ఫ్యాక్టరీ వ్యర్థాలు చెరువులో చేరడం వల్ల చాపలు చనిపోయి దుర్గంధం

**గుడిపాల స్వర్ణ సాగరం 28 :**

గుడిపాల మండలంలోని 189 కొత్తపల్లి రాసా ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ వారు విషపూరితమైన కంపు భరించలేని నల్లని విషపూరితమైనటువంటి నీటిని గుడిపాల మండలం శ్రీరంగపల్లి పంచాయతీ, శ్రీరంగపల్లి చెరువులో వదిలి ఆ నీరు వల్ల చాపలు చనిపోయి చెరువులోని నీరు మొ త్తం కలుషితమైపోయింది, మరియు రోడ్డు మీదుగా వెళ్తున్న ప్రజలకు దుర్వాసన అనారోగ్యం పాలవుతున్నారు ఈ నీటిని లారీ వాటర్ టాంకర్ ఏపీ 07Y4787 ఈ నంబర్ గల లారీ తో ప్రతిరోజు 10 సార్లు అంతకన్నా ఎక్కువగా పెయినపల్లి మరియు అరుల్ పురం రూట్ నందు మధ్యలో వీళ్లు ఒక చిన్న గుట్ట యందు ఈ నీటిని వదులుతున్నారు ఈ ప్రదేశంలో గొర్రెలు మరియు పశువులు మేపు కోసం వెళుతూ ఉంటారు అవి తిని పశువులు గొర్రెలు మరణిస్తున్నాయి దయవుంచి దీన్ని మీరు క్లియర్ చేయ వలసిందిగా మేము విన్నవించుకుంటున్నాము. మేము రీజనల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తిరుపతి వారికి కం ప్లైంట్ చేసినాము, మీరు28-08-2025 వ తేదీన శ్రీరం గంపల్లి చెరువు పొల్యూషన్ నీరుని తీసుకుని వెళ్ళినారు. దీనిపై సంబంధితఅధికారులుచొరవ తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామస్తులు కోరారు







# మిట్టవడ్డిపల్లి లో వినాయక చవితి వేడుకలు



**సూర్య ప్రతినిధి దక్కిలి**

దక్కిలి మండలం మిట్టవడ్డిపల్లిలో వినాయకుని ప్రతిష్ట పూజా వేదమంత్రాలు,తాళమేళాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మిట్టవడ్డీపల్లి గ్రామస్తుల సమక్షంలో ప్రతిష్ట పూజ నిర్వహించడం జరిగినది. హిందువులకు అత్యంత ముఖ్యమైన తొలి పండుగ గా జరుపుకుంటామని,అదేవిధంగా ఈ కార్యక్రమం గ్రామంలో ఐదు రోజులు జరుగున్నదని,ఈ ఐదు రోజులు ప్రతిరోజు గ్రామంలో సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 10 వరకు దేవుని సన్నిధిలో భజన కార్యక్రమం, మరియు ఐదు రోజులు అన్నదాన కార్యక్రమం ఉంటుందని,గ్రామంలో ప్రతిఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరేరు.



# కొణతనేరి గ్రామంలో బొజ్జల బృందమ్మకు ఘన స్వాగతం,







**స్వర్ణ సాగరం -తొట్టంబేడు,**

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని కొణతనేరి గ్రామం లో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. గ్రామ ప్రజల ఆత్మీయ ఆహ్వానం మధ్య బొజ్జల బృందమ్మ గారు గ్రామంలోకి అడుగుపెట్టగా, మహిళలు పూలదండలతో, నాయకులు ఘన స్వాగతంతో పలకరించారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రెండు అర్హులైన కుటుంబాలకు ఆమె చేతుల మీదుగా అందజేయడం గ్రామంలో చప్పట్లు మోగించింది. మండల పార్టీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు, మాజీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, సర్పంచ్ గాలి శ్రీనివాస బాలాజీ నాయుడు, మాజీ సర్పంచ్ హరినాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగ్గా, పాలెపు కిరణ్ నాయుడు, సంద్ర చంద్రశేఖర నాయుడు లకు చెక్కులు అందజేశారు. త్వరలోనే మిగతా అర్హులందరికీ కూడా చెక్కులు అందుతాయని బృందమ్మ గారు భరోసా కల్పించారు.

తరువాత గ్రామ మహిళలు, నాయకులు మాట్లాడుతూ – గత టీడీపీ ప్రభుత్వ కాలంలో దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గారు కొణతనేరిలో చేపట్టిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలిచాయని గుర్తుచేశారు. కానీ గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో గ్రామానికి ఒక్క రూపాయి విలువైన అభివృద్ధి కూడా జరగలేదని మండిపడ్డారు.

గ్రామస్తులు తమ సమస్యలను బృందమ్మ గారికి వివరించారు. గ్రామ పాఠశాల భవనం దగ్గర నుంచి ప్రధాన రహదారి వరకు సిమెంట్ రోడ్డు నిర్మించాలని, హరిజనవాడలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని, గాంధీ సెంటర్‌లో అంగన్వాడీ భవనానికి మరమ్మతులు చేయాలని కోరారు. అలాగే పేదలకు ఇళ్ల స్థలాలు, హౌసింగ్ కాలనీలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

దీనిపై బృందమ్మ గారు సానుకూలంగా స్పందించి – గ్రామంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "కొణతనేరి గ్రామం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. మీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, మీకు కావాల్సిన అభివృద్ధి తప్పక జరుగుతుంది" అని బృందమ్మ గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర ఆమని, పంచాయతీ కార్యదర్శి చంద్రిక, వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలతతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామం మొత్తం పసిడివెలుగులు నిండినట్లుగా సందడిగా మారింది.

# చెరువులో తేలిన గుర్తు తెలియని మగ శవం



**రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 28**

వెంకటాపురం గ్రామానికి చెందిన వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు, వెంకటాపురం గ్రామ సమీప చెరువులో గుర్తు తెలియని మగ శవాణ్ణి కనుగొన్నట్లు తెలిపారు. మృతుని వయస్సు సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్యగా ఉంటుంది. ఆయన పసుపు రంగు ఫుల్ షర్ట్ మరియు నీలం రంగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నారు. అయన ఆచూకీ తెలిసినవారు వెంటనే రేణిగుంట పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించవలసిందిగా రేణిగుంట పోలీసులు కోరారు. పోలీసు వారి ప్రాథమిక దర్యాప్తు ప్రకారం వెంకటాపురం చెరువులో బుధవారం వినాయక విగ్రహా నిమజ్జనాలు జరగలేదు కావున వినాయక నిమజ్జనానికి వచ్చిన వారికి జరిగిన ప్రమాదం అని అనుమానించలేము అని నిర్ధారించారు.

# స్వర్ణముఖిలో గుర్తుతెలియని మహిళా శవం లభ్యం



**పెళ్ళకూరు స్వర్ణసాగరం ఆగస్టు 28.**

మండలంలోని కలవకూరు గ్రామ సమీపంలోని స్వర్ణముఖి నదిలో గుర్తుతెలియని మహిళా శవాన్ని గురువారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై నాగరాజు సమాచారం మేరకు సుమారు 60 సంవత్సరాలు వయసులను మహిళా శవం స్వర్ణముఖ నది ఇసుక మేటలు దగ్గర లభ్యం కావడంతో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు ఫోరెన్సిక్ పరీక్షల కోసం మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## సినీ నటుడు సుమన్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన బుసా నాగరాజు గౌడ్



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 28

సినీ నటుడు సుమన్ కు చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి గ్రామానికి చెందిన చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ బిసి ఈడిగ సాధికారిక సమితి అధ్యక్షులు బుసా నాగరాజు గౌడ్ కుటుంబ సమేతంగా సుమన్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు

## చికిత్స పొందుతూ టీడీపీ కార్యకర్త మృతి,



స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి దళితవాడలో గురువారం విషాదఛాయలు అలుముకున్నాయి. టీడీపీ కార్యకర్త, కొయ్యబొమ్మల కళాకారుడు కొప్పల రమేష్ (44) చికిత్స పొందుతూ కన్నుమూశారు.గ్రామస్తుల కథనం ప్రకారం %-% రమేష్ కష్టపడి కుటుంబాన్ని పోషించుకునే సాధారణ కూలీ జీవితం గడిపేవాడు. పది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కిందపడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే తిరుపతిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో గురువారం ఆయన మృతిచెందారు.మృతుడికి భార్యతో పాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కుటుంబానికి అండగా నిలిచే పెద్దవాడిని కోల్పోవడంతో బోనుపల్లి గ్రామంలో విషాదఛాయలు కమ్మేశాయి. శవయాత్రలో గ్రామస్తులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రమేష్ ఆకస్మిక మృతి పట్ల గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. “పేద కుటుంబానికి దిక్కు లేకుండా పోయింది... ప్రభుత్వం ముందుకు రావాలి” అని వారు గట్టిగా కోరారు.

## తగ్గువారిపల్లి వినాయక స్వామి ని దర్శించుకున్న కుమార్ రాజా



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 28

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రం లోని తగ్గువారిపల్లి గ్రామం నందు ఏర్పాటు చేసిన వినాయక స్వామి వినాయక స్వామి ని చిత్తూరు జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా, బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ కామరాజు లు దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు వీరికి మురిగేష్ లు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ జిల్లా సెక్రటరీ రఘుపతి రాజు,తరుణ్,కాపు నాయకులు పరదేశి, సాంబశివ,హేమగిరి, నరసింహులు,రెడ్డి,బాబు గ్రామస్థులు పాల్గొన్నారు

## ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర నేత కామ్రేడ్ షేక్ బషీర్ గారి 5 వ వర్ధంతి:



కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 29

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ షేక్ అబ్దుల్ బషీర్ గారి 5వ వర్ధంతి కార్యక్రమంశుక్రవారం కనిగిరి పట్టణంలోని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కనిగిరి కార్యాలయంలో గం.10.00 లకు జరుగును.తదుపరి గం.10.30. ప్రభుత్వ ఆసుపత్రి నందు బ్రెడ్లు, పండ్లు పంపిణీ కార్యక్రమం అనంతరం వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం జరుగును.కావున నాయకులు ఉద్యోగులు, కార్మికులు,స్నేహితులు, ప్రజలు అందరూ ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని కామ్రేడ్ బషీర్ గారి కి ఘనంగా నివాళులు అర్పించేందుకు అందరూ హాజరు కావాల్సిందిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పిలుపునిచ్చారు.

# ప్రార్థన సమయానికి హాజరైన ఎంఈఓ



స్వర్ణసాగరం బుచ్చినాయుడు కండ్రిగ



మండల కేంద్రంలోని కంచన పుత్తూరు ప్రాథమిక పాఠశాలలోని ప్రార్థన సమయానికి గురువారం మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని, నిర్లక్ష్యం వహించకుండా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని బాగా చదవాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, రాగి జావను నాణ్యతను పరిశీలించి, వంట సిబ్బందికి మధ్యాహ్న భోజనం పై పలు రకాల సూచనలను తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## పట్టణ ప్రముఖ వినాయకుని మండపాన్ని సందర్శించిన బొజ్జల బృందమ్మ



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 28

పట్టణంలో ప్రప్రథమంగా వినాయకుని మండపాలను పరిచయం చేసిన రేణిగుంట పట్టణ వంశీకులు మాజీ ఎంపీటీసీ ధర్మరాజు గత 40 ఏళ్లగా స్థాపించే గణనాథుని విగ్రహాన్ని దర్శించుకోవడం కోసం చవితి నాటి నుండి ప్రముఖులైన నియోజకవర్గ ఎమ్మెల్యే తల్లి బొజ్జల బృందమ్మ, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, బిజెపి రాష్ట్ర నాయకులు కోలా ఆనంద్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మోహన్, దొడ్డ రెడ్డి సిద్దారెడ్డి, మండల బీజేపీ నాయకుడు బీ డి బాలాజీ విచ్చేశారు. మండపం ధర్మకర్త ధర్మరాజు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆ కోరుతూ ప్రతి సంవత్సరం వినాయకుని మండపాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పట్టణ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ టీడీపీ సీనియర్ నాయకుడు జీకే మునీర్ భగవంతుని సన్నిధిలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ శీనా, రాజా రాయల్, నరేష్, సూరి, నాగి, రమణ, షాజహాన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలితుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 28


రేణిగుంట వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొన్నారు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి 15వ వార్డ్ పాంచాలి నగర్ లో విగ్నేష్ మిత్రబృందం ప్రతి ఏటా పెద్ద ఎత్తున వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన తుడా చైర్మన్ కి రేణిగుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి రాయల్ ఘనంగా సత్కరించి స్వామి వారి ప్రసాదలను అందించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులుతో ప్రజలందరికీ శుభం కలగాలి



- వైసీపీ ఇంచార్జి దద్దాలుమున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్ట్ 28

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల 18వ వార్డు పీవీఆర్ స్ట్రీట్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని గురువారం కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గణపతికి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం విఘ్నేశ్వరుని ఆశీస్సులుతో కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలందరికీ శుభం కలగాలని, వినాయకుడి కృపతో అందరి జీవితాలాల్లో అనందం జ్ఞానం శ్రేయస్సు నిండాలని కోరుకుంటూ ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.అనంతరం కమిటీ సభ్యులు దుష్యాలువాతో పూలమాలతో ఘనంగా సత్కారించి స్వామి వారి తీర్థ ప్రశాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి,సిరుప గోవర్థన్ రెడ్డి,కౌన్సిలర్ దేవకీ రాజీవ్,డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ ఆవుల కృష్ణా ఒడ్డి,పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి,ప్రముఖ కాంట్రాక్టర్ తూము కృష్ణారెడ్డి,ముల్లంగి శ్రీహరి రెడ్డి ,దరిశి సుబ్ర హ్మణ్యం, వెంకటేశ్వర్లు ,బచ్చు వెంగళరావు గుప్తా,రాచర్ల నరేష్,దరిశి ఫణి కుమార్,బత్తుల మాలి,అయిమల్ల నాగమణి, కనమర్లపూడి లక్ష్మీ మోహన్,దుర్గమ్మ,భాగ్యమ్మా, షేక్ షకీలా, మద్దిశెట్టి భారతీ,సుష్మిత,కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడు

కాణిపాకం , ఆగస్టు 28 స్వర్ణ సాగరం



గురువారం రాత్రి హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడు, ఉదయం హంస వాహనము ఉభయదారులు కాణిపాకం అగరంపల్లి కారకంపల్లి వడ్రంపల్లి కిరణం పల్లి గ్రామాల శ్రీ ర్ కరుణిక వంశస్థులు చే అభిషేకం నిర్వహించడం జరిగింది. గురువారం రాత్రి హంస వాహన ఉభయ దారులు వరస తీసుకురాగా వాటితో స్వామివారికి పూజలు నిర్వహించి వివిధ పుష్పాలతో అలంకరించి స్వామివారిని పల్లకిపై ఆసన్నులు చేయగా, స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు స్వామివారి కి హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు ,స్వామి వారు మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి నీ హంస వాహనంపై చూసి దర్శించారు.



# నా కూతురు సినిమాల్లోకి రాదు

బాలీవుడ్‌లోకి తన కూతురు నైసా దేవ్‌గణ్ ఎంట్రీ ఎప్పుడు ఉంటుందనే వార్తలపై క్లారిటీనిచ్చింది నటి కాజోల్ దేవ్‌గణ్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. చాలామంది స్టార్ కిడ్స్ మాదిరిగా నైసాకు నటిగా మారే ఉద్దేశం లేదని కాజోల్ స్పష్టం చేసింది. "నా కూతురు సినీ రంగంలోకి రావడం లేదు. ఆమెకు ఇప్పుడు 22 ఏళ్లు, తన భవిష్యత్తుపై ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చింది. ఆమె సినీ పరిశ్రమలో కాకుండా వేరే రంగంలోకి వెళ్లాలని అనుకుంటోంది" అని కాజోల్ వెల్లడించారు. అయితే ఈ వ్యాఖ్యలతో నైసా బాలీవుడ్‌లో అడుగుపెట్టబోతుందన్న వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది. అలాగే నెపో-బేబీ వివాదంపై కాజోల్ మాట్లాడుతూ.. మీరు సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోజే తెలుసుకోవాల్సిన విషయం.. ఇక్కడ మంచి, చెడు రెండు ఉంటాయని. మీరు విమర్శలకు గురవుతారని మీరు అర్థం చేసుకోవాలి. కొన్ని విమర్శలు కఠినంగా, కొన్ని అసంబద్ధంగా, భయంకరంగా ఉంటాయి. అయితే ఇవి తట్టుకుని నిలబడితేనే మీరు ఇండస్ట్రీలో రాణిస్తారు. ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రతి ఒక్కరూ ఇలాంటివి ఎదుర్కోవాలి. వారికి తప్పించుకునే ఛాయిస్ ఉండదంటూ కాజోల్ చెప్పుకొచ్చింది. అయితే నైసా వేరే కెరీర్‌ను ఎంచుకున్నప్పటికీ ఈ ఏడాది పలువురు స్టార్ కిడ్స్ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ, కాజోల్ మేనల్లుడు ఆమన్ దేవగన్, సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్ 2025లో అరంగేట్రం చేశారు. ఇక, శనయ కపూర్ విక్రాంత్ మాస్సే సరసన తన ఎంట్రీని ఇవ్వగా, అహాన్ పాండే తన బ్లాక్‌బస్టర్ డెబ్యూ 'సైయారా'తో అందరి దృష్టిని ఆకర్షించారు.

# ప్రభాస్ తండ్రిగా చిరంజీవి?



ప్రభాస్ స్పీడ్ చూస్తుంటే మెంటలెక్కుతుంది.. 'సలార్', 'కల్కి' విజయాలతో ఊపు మీద ఉన్న రెబల్ స్టార్ గ్యాప్ లేకుండా వరుస సినిమాలతో అభిమానులను ఆనందపరిచేస్తున్నారు. భారీ హిట్‌లతో మంచి ఉత్సాహం అందిపుచ్చుకున్న ప్రభాస్ తన కెరీర్‌లో మరింత దూసుకుపోతున్నాడు. 'సలార్' విజయం, ఆ తర్వాత 'కల్కి 2898 ఏ.డి.' లాంటి పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ ప్రభాస్ ఖాతాలో చేరడంతో అభిమానుల ఆనందానికి కూడా అవధులు లేకుండా పోయాయి. కల్కి సినిమా రూ.1000 కోట్లకుపైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీలో సంచలనంగా నిలిచింది. ఇప్పుడు ప్రభాస్ 'రాజా సాబ్' అనే సినిమా కోసం షూటింగ్ చేస్తున్నాడు. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ ఎంటర్టైనర్‌లో ప్రభాస్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నాడు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ సినిమాను జనవరి 9న విడుదల చేయనున్నట్టు సమాచారం. రాజా సాబ్ తర్వాత ప్రభాస్ సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో 'స్పిరిట్' అనే సినిమాలో నటించనున్నాడు. ఇప్పటికే టైటిల్ ఫిక్స్ కాగా, ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమాపై ఇప్పుడో ఆసక్తికరమైన వార్త ఇండస్ట్రీలో హల్చల్ చేస్తోంది. స్పిరిట్‌లో ప్రభాస్ తండ్రి పాత్రలో మెగాస్టార్ చిరంజీవి కనిపించబోతున్నారని టాక్. స్పిరిట్ కథలో హీరో తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యత ఉన్నట్టు సమాచారం. యానిమల్ సినిమాలో అనిల్ కపూర్ రణబీర్ తండ్రిగా ఎలా ఆకట్టుకున్నాడో గుర్తుండే ఉంటుంది. అలాగే స్పిరిట్‌లోనూ ఆ స్థాయిలో ఒక పవర్‌ఫుల్ ఫాదర్ రోల్ ఉండబోతుందని, ఆ పాత్ర కోసం చిరంజీవిని సంప్రదిస్తున్నారని ఇండస్ట్రీలో చర్చ. సందీప్ రెడ్డి వంగ ..చిరంజీవిని కలిసేందుకు ప్రయత్నిస్తున్నారట. మెగాస్టార్ ఒప్పుకుంటే ఇది టాలీవుడ్‌లోని మరో భారీ కలయికగా నిలిచే అవకాశం ఉంది. ఈ వార్తపై ఎలాంటి అధికారిక ప్రకటన అయితే లేదు. కానీ చిరు %-% ప్రభాస్ లాంటి ఇద్దరు స్టార్‌లను ఒకే ఫ్రేమ్‌లో చూడాలనేది అభిమానుల కల. ఈ వార్త నిజమైతే, స్పిరిట్ సినిమాపై ఆసక్తి మరింత రెట్టింపు అవుతుంది. ప్రస్తుతం చిరంజీవి .. విశ్వంభర, మన శంకర్ వర ప్రసాద్ గారు చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇందులో విశ్వంభర వచ్చే ఏడాది సమ్మర్‌కి రానుండగా, మన శంకర్ వరప్రసాద్ గారు సంక్రాంతికి రానుంది.





# అంచనాలు పెంచేసిన 'మిరాయ్' ట్రైలర్..

యంగ్ హీరో తేజ సజ్జా హీరోగా నటించిన 'మిరాయ్' ట్రైలర్ వచ్చేసింది. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. పాన్ ఇండియా రేంజ్‌లో ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇందులో రితికా నాయక్ హీరోయిన్‌గా, మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రియా శరణ్, జయరాం, జగపతిబాబు ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# ప్రమోషన్స్‌కి దూరంగా అనుష్క

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల అనుష్క ఈ మధ్య స్లో అండ్ స్టడీగా సినిమాలు చేస్తుంది. అయితే ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో అనుష్క ఘాటి అనే చిత్రం చేయగా, ఈ మూవీ సెప్టెంబర్ 5న విడుదలకు సిద్ధమవుతుంది. ప్రముఖ నటి అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోంది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ యాక్షన్ క్రైమ్ డ్రామా, గంజాయి మాఫియా నేపథ్యంలో నడుస్తూ, అనుష్కను ఓ శక్తివంతమైన గిరిజన మహిళ పాత్రలో చూపించనుంది. మూవీ ట్రైలర్, గ్లింప్స్, ఫస్ట్ లుక్ అన్నింటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. అనుష్క అదిరిపోయే గెటప్‌తో ప్రేక్షకులను అలరించగా, ఫ్యాన్స్ ఫుల్ హైప్‌లో ఉన్నారు. అయితే చిత్ర ప్రమోషన్స్‌లో అనుష్క పాల్గొనకపోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఘాటి టీం దేశవ్యాప్తంగా విస్తృతంగా ప్రమోషన్లు నిర్వహిస్తున్నా, అనుష్క ఎక్కడా కనిపించడం లేదు. దీనిపై ఓ ఎక్స్ పోస్టులో చిత్ర నిర్మాత స్పందిస్తూ, "అనుష్క ప్రమోషన్లలో పాల్గొనబోనని షూటింగ్‌కు ముందే స్పష్టంగా తెలిపింది. ఆ మేరకు ఒప్పందం కుదిరింది" అని చెప్పారు. అయితే అనుష్క ఎందుకు ప్రమోషన్స్‌కు దూరంగా ఉంటోంది? అనే అంశంపై టాలీవుడ్ వర్గాల్లో అనేక రూమర్లు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలా? లేక ఇతర సినిమాల కమిట్‌మెంట్సా? అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. అయితే ఆమె అభిమానులు మాత్రం కొంత నిరాశలో ఉన్నారు. అనుష్క హాజరు లేకపోయినా, ఘాటి ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఫస్ట్ లుక్ నుంచే సినిమాపై ఆసక్తి పెరుగుతోంది. సినిమా డిజిటల్ హక్కులని అమెజాన్ ప్రైమ్ భారీ ధరకు దక్కించుకుందన్న వార్తలు వస్తున్నాయి. ఒక్క ప్రీరిలీజ్ ఈవెంట్‌కి అయినా అనుష్క హాజరవుతుందా? అన్నది ప్రస్తుతం ఫ్యాన్స్‌లో చర్చనీయాంశంగా మారింది. అయితే 'ఘాటి' సినిమా షూటింగ్ వరకు మాత్రమే అనుష్క కమిటైందని, ప్రమోషన్, సక్సెస్ మీట్ వంటి కార్యక్రమాలకు ఆమె హాజరుకాదనేది నిజమని కొందరు చెప్పుకొస్తున్నారు.